తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
సంపుటి : 2 | సంచిక : 275 | గురువారం | 27 - 02 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in

# శంకరుడి కరుణాకటాక్షాలు ఉండాలి

తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్,



రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు గరళకంఠుని దీవెనలు ఉండాలని ప్రార్థించారు. పవిత్ర శివరాత్రి సందర్భంగా శివ భక్తులు ఉపవాస దీక్షను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచరించడం హిందూ సంప్రదాయంలో ప్రత్యేకతను సంతరించుకుందని కేసీఆర్ అన్నారు. దేశ వ్యాప్తంగా శివాలయాలు, భక్తుల శివనామస్మరణతో మారుమోగుతాయని అన్నారు. గరళాన్ని తన కంఠంలో దాసుకుని ముల్లోకాలను కాపాడుతున్న ఆ ఉమా శంకరుని కరుణాకటాక్షాలు తెలంగాణ ప్రజలకుండాలని ఆకాంక్షించారు. సుఖ శాంతులతో జీవించేలా ప్రజలందరినీ దీవించాలని కేసీఆర్ ఆ మహాశివున్ని ప్రార్థించారు.




# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి
- 15 జిల్లాలలో మొత్తం 773 పోలింగ్ స్టేషన్లు, కరీంనగర్లో 103
- కంట్రోల్ రూమ్ నుండి నిరంతర పర్యవేక్షణ
- ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి
- 15 జిల్లాల బ్యాలెట్ బాక్స్‌లో స్వీకరణకు సర్వం సిద్ధం
- ఎన్నికల రిటర్నింగ్ అధికారులు

పొలిటికల్ బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :

మెదక్,నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఈనెల 27న జరగనున్న పోలింగ్ ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల మెటీరియల్, బ్యాలెట్ బాక్సుల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను కలెక్టర్ సందర్శించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రిసైడింగ్ అధికారులకు సిబ్బందికి, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రూట్ మ్యాప్ పై రూట్ ఆఫీసర్లతో చర్చించారు. బ్యాలెట్ బాక్సుల లాకింగ్ సిస్టం, సీలింగ్ పై మరోసారి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ మెటీరియల్ సరిచూసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది, ఉపాధ్యాయ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు 3లక్షల 55 వేల 159 ఉన్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 27 వేల 88 మంది ఉన్నారని తెలిపారు. అన్ని జిల్లాలలో కలిపి 499 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 274 టీచర్స్ పోలింగ్ స్టేషన్లో ఉన్నాయని వివరించారు. 93 కామన్ పోలింగ్ స్టేషన్లు ( గ్రాడ్యుయేట్స్, టీచర్స్) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తంగా అన్ని జిల్లాల్లో 773 పోలింగ్ స్టేషన్లో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.

**కరీంనగర్ జిల్లాలో..**

కరీంనగర్ జిల్లాలో 71 వేల 545 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా, 4 వేల 305 మంది టీచర్స్ ఓటర్లు ఉన్నారు. మొత్తం 103 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరుగుతుందని, ఇందులో 85 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు కాగా, 18 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. రెవెన్యూ డివిజన్లో వారీగా పరిశీలిస్తే కరీంనగర్ రెవెన్యూ డివిజన్లో 69 గ్రాడ్యుయేట్, 12 టీచర్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. హుజరాబాద్ రెవెన్యూ డివిజన్లో 16 గ్రాడ్యుయేట్ 6 టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని అన్నారు. కరీంనగర్ జిల్లాలో మొత్తం 103 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 312 మంది పోలింగ్ ఆఫీసర్లు, 36 మంది రిజర్వు సిబ్బంది, మొత్తం 451 మంది పోలింగ్ విధుల్లో ఉన్నారని తెలిపారు. జిల్లాలో 36 మంది మైక్రో అబ్జర్వర్లు,

మిగతా 6లో..



## సీఎం స్టాలిన్‌కు హోంమంత్రి
# అమిత్ షా కౌంటర్

తమిళనాడు, తెలంగాణ ముచ్చట్లు :

తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్‌కు కేంద్ర హోంమంత్రి అమిత్ షా గట్టి కౌంటర్ ఇచ్చారు. కేంద్ర నిధులు అందడం లేదన్న సీఎం ఎంకే స్టాలిన్ ఆరోపణల్లో నిజం లేదన్నారు. మోదీ ప్రభుత్వం తమిళనాడుకు గత పదేళ్లలో రూ. 5 లక్షల కోట్లు ఇచ్చినట్లు స్పష్టం చేశారు. కేంద్రం నిధుల కేటాయింపు విషయంలో అన్యాయంగా వ్యవహరిస్తోందన్న తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆరోపణలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా (ఫిబ్రవరి 26) తోసిపుచ్చారు. అంతేకాదు 2014 నుంచి 2024 వరకు మోదీ ప్రభుత్వం తమిళనాడుకు రూ.5,08,337 కోట్లు కేటాయించిందని స్పష్టం చేశారు. తమిళనాడు కోయంబత్తూరులో బీజేపీ కార్యాలయ ప్రారంభోత్సవం, తిరువన్నమలై, రామనాథపురంలో మరో రెండు జిల్లా కార్యాలయాల ఇ-ప్రారంభోత్సవంలో షా మాట్లాడిన క్రమంలో పేర్కొన్నారు. కేంద్రం చేతిలో తమిళనాడు అన్యాయానికి గురైందని సీఎం ఎప్పుడు అంటుంటారని, కానీ అది నిజం కాదని అమిత్ షా స్పష్టం చేశారు. యూపీఏ, ఎన్‌డీఏ హయాంలో పంపిణీ చేసిన నిధులను పోల్చి చూసుకుంటే అసలు నిజమైన అన్యాయం, ఎవరు చేశారో తెలుస్తుందని షా వెల్లడించారు. 2025 ఏడాది ఢిల్లీలో విజయంతో ప్రారంభమైందని, 2026లో తమిళనాడులో ఎన్డీఏ ప్రభుత్వంతో ముగుస్తుందని అమిత్ షా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తమిళనాడులో డీఎంకే జాతి వ్యతిరేక ప్రభుత్వాన్ని అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడులో ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అందరూ సిద్ధం కావాలని అమిత్ షా సూచించారు. తమిళనాడులో ఏర్పాటు చేయబోయే ప్రభుత్వం కొత్త శకానికి నాంది పలుకుతుందని, ఇక్కడ బంధుప్రీతి దుకాణం మూసివేస్తామని, అవినీతి శాశ్వతంగా అంతమవుతుందని వ్యాఖ్యానించారు. మిగతా 6లో..

# గత బీఆర్ఎస్ ప్రభుత్వం మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదు

న్యూఢిల్లీ, తెలంగాణముచ్చట్లు :



ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్‌లో రాష్ట్రానికి కావాల్సిన కీలకమైన ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు జరుగుతాయనుకున్నారు. కానీ.. ఎలాంటి ప్రత్యేక ప్రయోజనాలు కల్పించకపోవడంతో.. సీఎం రేవంత్ రెడ్డి, ప్రధాని మోదీని నేరుగా కలుసుకున్నారు. హైదరాబాద్ మహానగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా కేంద్రం సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. వివిధ అంశాలపై ప్రత్యేక వినతులు అందించిన రేవంత్ రెడ్డి.. నిధులు, అనుమతులు, కొత్త ప్రాజెక్టులపై ప్రధాని మోదీతో చర్చించారు. ఢిల్లీలోని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఆయన అధికారిక నివాసంలో సమావేశమైన సీఎం రేవంత్.. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నిర్మించ తలపెట్టిన రెండో దశ మెట్రో నిర్మాణం గురించి ప్రధాని మోదీకి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కావాల్సిన అనుమతులు మంజూరు చేయడంలో కేంద్రం జాప్యం చేస్తుండడంతో.. ఆ విషయాన్ని ప్రస్తావించిన రేవంత్ రెడ్డి త్వరితగతిన అనుమతులు వచ్చేలా చూడాలని కోరారు. హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి తీసురావడమే తమ ఉద్దేశమని వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి.. ఫేజ్-ఎ కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన మిగతా 6లో..

# మళ్లీ రెచ్చిపోయిన ఉగ్రవాదులు

జమ్మూ కశ్మీర్, తెలంగాణ ముచ్చట్లు :



జమ్మూ కశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు రెచ్చిపోయారు. రాజౌరీ జిల్లాలోని నియంత్రణ రేఖ సమీపంలో ఆర్మీ జవాన్లను తీసుకు వెళ్తున్న ట్రక్‌ను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. అయితే ఈ కాల్పుల్లో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదని ఆర్మీ ఉన్నతాధికారులు వెల్లడించారు. బుధవారం సుందర్‌బనీ సెక్టార్‌లో పాల్ గ్రామం వద్ద ఈ ఘటన చోటు చేసుకుందని వారు వివరించారు. అటవీ ప్రాంతంలో నక్కిన ఉగ్రవాదులు ఈ కాల్పులు జరిపారని చెప్పారు. ఈ ప్రాంతం నుంచే జమ్మూ కశ్మీర్‌లోకి ఉగ్రవాదులు చొరబడతారని ఆర్మీ ఉన్నతాధికారులు తెలిపారు. మరోవైపు భద్రతా దళాలు సైతం అదే సమయంలో ఉగ్రవాదులపైకి ఎదురు మిగతా 6లో..



# నీలాద్రీశ్వరున్ని దర్శించుకున్న జడ్జి!

సత్తుపల్లి,ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు :

సత్తుపల్లి పట్టణంలో గల సీనియర్ సివిల్ కోర్టులో పని చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి షేక్ మీరా ఖాసింసాహెబ్ తన దర్మపత్నితో కలసి పెనుబల్లి మండల పరిధిలోని లంకపల్లి ప్రాంతంలో ఉన్న అడవిలో గల స్వయంభూ నీలాద్రీ శ్వరుని కోవెలలో మహా శివుడిని దర్శించుకున్నారు. మహా శివరాత్రి సందర్భంగా బుధవారం జడ్జి నీలాద్రీ శ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి పాకాల వెంకటరమణ అర్చన చేసిన అనంతరం జడ్జి కు శాలువ కప్పి సత్కరించారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి దామోదర రాజనర్సింహ





మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు :

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్భంగా వనదుర్గభవని మాతకు రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పట్టు వస్త్రాలు సమర్పించారు.. ఈ సందర్భంగా ఆయనకు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, ఆలయ ఈవో చంద్ర శేఖర్ ఘన స్వాగతం పలికారు. మంజీరా నది పాయలలో ఏర్పాటుచేసిన శివుడు, లింగం, గోవుల భారీ సెట్టింగ్. వద్ద మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు నిర్వహించి జాతరకు శ్రీకారం చుట్టారు. భక్తుల సౌకర్యార్థం ఎర్పాటు చేసిన ఉచిత ఆర్టీసీ బస్సును మంత్రి ప్రారంభించారు. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ అమ్మవారి వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు.. ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. నేడు అమ్మవారి ఆలయంలో శివరాత్రి జాగారాలు, పూజలు రాష్ట్రవ్యాప్తంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి అని తెలిపారు.భక్తులు మెచ్చే కోరిన కోరికలు తీర్చే దేవతగా పిలవబడే వనదుర్గ అమ్మవారి జాతరకు రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది పిల్లాపాపలతో జాతరకు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోతాయని అని అన్నారు. నేడు వనదుర్గ అమ్మవారి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, జాగారాలు ఉండేందుకు భక్తులు చేరుకున్నారని వివరించారు. వీరంతా వనదుర్గ గుడి ప్రదేశంలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్ల కింద.. మిగతా 6లో..



# జీవిత కాల నిషేధం..?

న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :

వివిధ కేసుల్లో దోషులుగా తేలిన నేతలపై జీవిత కాల నిషేధాన్ని విధించాలన్న అభ్యర్థను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ కేసులో సదరు వ్యక్తిపై ఆరేళ్ల పాటు నిషేధం విధిస్తే సరిపోతుందని తెలిపింది. ఓ వ్యక్తిపై జీవిత కాల నిషేధం అనేది కఠినతరమని పేర్కొంది. అయితే రాజకీయ నేతలపై జీవిత కాల నిషేధం ఎన్నేళ్లు అనే దానిపై నిర్ణయాధికారం పార్లమెంట్‌దేనని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఖరాకండిగా తేల్చి చెప్పింది. దోషులుగా రుజువు అయితే జీవితకాల నిషేధాన్ని విధించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కేంద్రం తన అభిప్రాయాన్ని వివరిస్తూ.. సుప్రీంకోర్టులో బుధవారం అఫిడవిట్ దాఖలు చేసింది. దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం విధించాలంటూ న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను

# హరీష్ రావు వ్యాఖ్యలు అవగాహన రహితం




**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
వనపర్తి జిల్లా కేంద్రంలో, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి బుధవారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు, నా మనసుకు ఒప్పుకోవటం లేదని ఎంతో సుదీర్ఘమైన ఆలోచన చేసే వ్యక్తి అవగాహన లేక ఎవరైనా వారితో మాట్లాడించారా అని అనుమానం నాకున్నదని ఎంతో అనుభవమైన వ్యక్తి లోకల్ బాడీ ఎన్నికలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ ,గ్రాడ్యుయేషన్ ఎలక్షన్స్ ఖర్చులను ఎలక్షన్ కమిషన్ నిబంధనలు ఉండవు. గతంలో నేను పోటీ చేసి ఎమ్మెల్యేగా ఉన్న అనుభవంతో స్వయంగా నేను కూడ రాష్ట్ర ఎన్నికల కమిషన్ కి తీసుకువెళ్లగా వారే స్వయంగా తెలుపడం జరిగినది. ప్రస్తుతం హరీష్ రావు మాట్లాడుతున్న విషయాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా సాయి చరణ్ రెడ్డి చేసిన ఆరోపణలను కూడ ఖండిస్తూ ఆధారాలు ఉంటే బయట పెట్టాలని తెలిపారు. గోపాల్ పేట మాజీ ఎంపీపీ చేసిన ఆరోపణలను ఖండిస్తూ నా సహకారంతోనే సర్పంచ్ ఎంపీపీ పదవులను అనుభవించారని తెలుపుతూ స్త్రీల పట్ల మాకు అపర గౌరవం ఉన్నదని ఆమె సోదరి భావంతో మాట్లాడవచ్చు దానిపైన నేను ఇంకా ఎక్కువ మాట్లాడానని తెలిపారు. బిజెపి అధ్యక్షులు నారాయణ మాట్లాడిన విషయాన్ని తీవ్ర స్థాయిలో ఖండిస్తూ వనపర్తి ప్రాంతాన్ని అభివృద్ధి కోసం అరునిషాలు కృషి చేస్తామని దాంట్లో ఎలాంటి అనుమానాలు మీకు వద్దని మాతో ఎలాంటి పనులనైన మీరు వచ్చి మాతో పని చేయించుకోండి అని బదులిచ్చారు. పత్రిక సమావేశంలో విలేకరులు అడిగిన ప్రశ్నకు చిన్నారెడ్డి సమాధానం తెలుపుతూ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఒకే పార్టీలో రెండు వర్గాల మధ్య ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారనే దానికి వారు సమాధానం తెలుపుతూ.. కాంగ్రెస్ పార్టీ కి అంకిత భావంతో పనిచేస్తూ ఎవరితో విభేదాలు రాకుండా ఎంతో సహనంతో ఉంటూ సమన్వయం కోసం హై కామెండ్ కు కూడ ఇలాంటి పరిస్థితులు ఉన్న అసెంబ్లీ సెగ్మెంట్లకు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తూ కార్యక్రమాలను కొనసాగించుటకు నా వంతు ప్రయత్నాలను రాష్ట్రస్థాయి నాయకులకు పలు సూచనలు చేస్తున్నానని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం గడపగడప తిరుగుతూ కాంగ్రెస్కు ఓటేయండి అని నిజాయితీగా పనిచేశామని మనస్ఫూర్తిగా మేము పని చేస్తే దాని కాదంటున్న వారితో నేను ఏనాడు కూడ విభేదాలకు తావివ్వకుండా ఉన్నామని ఉన్నామని ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉంటూ 42 గ్రామాలను ఎన్నికల సమయంలో సందర్శించని వ్యక్తి గెలుపుకు ఎవరు కారణము తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, కిరణ్ కుమార్, బి కృష్ణ, సమద్, కమూర్, పెద్దమందడి అధ్యక్షులు పెంటన్న యాదవ్, అంజన్ రెడ్డి, సురేష్ గౌడ్, నాగరాజు, బాబు, కోళ్ల వెంకటేష్, వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## కూలిపోయిన డ్రోన్

**కోటప్పకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
కోటప్ప కొండకు మహా శివరాత్రిని పురస్కరించుకొని భక్తులు తరలివచ్చారు. భక్తులు తెల్లవారుజా నుంచే అమరేశ్వరుని దర్శనానికి బారులుతీరారు. కృష్ణానదిలో పుణ్యస్నానాలు, అనంతరం ఆలయ ఆవరణలో దీపాలు వెలిగించి పూజలు చేస్తున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్లు, బస్సులకోసం ప్రత్యేక పార్కింగ్ స్థలం కేటాయించారు. ఆలయ ఆవరణలో క్యూలెన్లు, చలువపందిళ్లు ఏర్పాటు చేశారు అధికారులు పోలీసులు కోటప్పకొండపై శాంతి భద్రతల పర్యవేక్షణ కోసం నిఘా పెట్టిన డ్రోన్ కూప్పకూలిపోయింది. బుధవారం ఉదయాన్నే సాంకేతిక సమస్యతో డ్రోన్ క్యాంటీన్ పైన ఉన్న విద్యుత్ తీగలపై పడింది. డ్రోన్ పడటంతో వైర్లుతెగి సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. డ్రోన్ పడటంతో క్యాంటీన్ మూసివేశారు. ప్రమాద సమయంలో ఘటనాస్థలంలోనే పల్నాడు జిల్లా ఎస్పి శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ లు ఉన్నారు. సిబ్బందిని క్యాంటిన్ పైకి ఎక్కించి డ్రోన్ సురక్షితంగా కిందకి తీసుకొచ్చారు.

### దేశంలోనే అత్యుత్తమంగా వంద పడకల

## ఆసుపత్రి నిర్మాణం

**ఉండవల్లి, తెలంగాణ ముచ్చట్లు :**
మంగళగిరి చినకాకాని వద్ద ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రిని దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఆసుపత్రి భవన నమూనాపై అధికారులతో మంత్రి సమీక్షించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భవన నమూనాను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. మంత్రి మాట్లాడుతూ.. మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి. అత్యాధునిక వసతులతో వంద పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దాలి. వంద పడకల విభాగంలో దేశానికి రోల్ మోడల్ గా ఆసుపత్రి నిలవాలి. ప్రశాంత వాతావరణంలో వైద్యులు పనిచేసేలా ఉండాలన్నారు. రోగులకు అత్యుత్తమ వైద్యం అందించేలా ఆసుపత్రిని తీర్చిదిద్దాలి. ఆసుపత్రిలో వైద్య సేవలు పొందేందుకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. డాక్టర్లు, పేషంట్లు, విజిటర్స్ కోణంలో జోన్లు రూపొందించాలని అధికారులకు సూచించారు. పేరెన్నికగన్న ఆసుపత్రుల భవన నమూనాలను పరిశీలించి అందకను గుణంగా మార్పులు, చేర్పులు చేయాలన్నారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు. పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాను రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీఎమ్ఎస్ఐడీసీ(ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ) సీఈ జి.సుధాకర్ రెడ్డి, ఎస్ఈ వి.చిట్టిబాబు, ఈఈ సీవీ రమణ, భార్గవ్ గ్రూప్ చీఫ్ ఆర్కిటెక్చర్ శ్రీమతి నిఖిల, ఏపీఎమ్ఎస్ఐడీసీ డీఈఈ ఎమ్. హనుమంతరావు నాయక్, ఏఈ జి.గోపీచంద్, ఏఈ కె.శివ సత్యనారాయణ, భార్గవ్ గ్రూప్ డీజీఎమ్ ఏ.శ్యామ్ కిషోర్, సీనియర్ ఇంజనీర్ డి.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టంగా చదివి మంచి మార్కులు సాధించాలి

**కోరుట్ల, తెలంగాణ ముచ్చట్లు :**
విద్యార్థులు కష్టంతో కాకుండా,ఇష్టంగా చదివి పదోతరగతిలో మంచి మార్కులు సాధిం చాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సూచించారు.మంగళవారం పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో 2024-25 పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం చాలా అట్టహాసంగా జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథి లుగా పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు,ఎస్సై శ్రీకాంత్, ప్రముఖ న్యూలైఫ్ లైఫ్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రమేష్, రామకృష్ణ డిగ్రీ కళాశాల కరస్పాండంట్ అంజయ్య, పిఆర్బీఎం అండ్ అరుణోదయ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పోతని ప్రవీణ్,ఆర్ఐ మహమూద్, గ్రీన్ వుడ్ స్కూల్ కరస్పాండెంట్ మొయిజ్, రిటైర్డ్ పిఈటీ వెంకటరెడ్డి గంగాధర్ హాజరయ్యారు.విద్యార్థులు తమ భవిష్యత్‌ను ఎలా తీర్చిదిద్దుకోవాలో వివరించారు,ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ మార్చి 2025 లో జరగబోయే పదవ తరగతి బోర్డు పరీక్షలకు ఎటువంటి భయభ్రాంతులకి లోను కాకుండా పట్టుదల తో చదివి పరీక్షలు వ్రాయాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలకు, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, ఎలాంటి పోటీ పరీక్షలలోనైనా సరే నెగ్గాలంటే యువతను ముఖ్యంగా పాడు చేస్తున్న డ్రగ్స్ అండ్ మొబైల్ ఫోన్స్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లితండ్రులు కూడా పిల్లలపై నిరంతర పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి తప్పు దారిలోకి వెళ్లకుండా శ్రద్ధ వహిస్తూ అవసరమైన సందర్భంలో సున్నితంగా హెచ్చ రించాలని అప్పుడే విద్యార్థులు జీవితంలో ఉన్నత విజయాలను సాధించగలరని తెలియజేశారు,అనంతరం కేరళ హైస్కూల్ లో గత కొన్ని సంవత్సరాలుగా భోదిస్తూ ఇటీ వలే ప్రభుత్వ ఉపాధ్యాయులుగా, ఉద్యో గులుగా ఎంపికైన విశ్వనాథ్, కుసుమ నరేష్, రవళి,మధు ,రమ,శృతి మరియం ఫాతిమ ఈ మధ్యే విడుదలైన జూనియర్ లెక్చరర్ (గెజిటెడ్) జువాలాజి లెక్చరర్‌గా ఎంపికై యువతకి ఆదర్శంగా నిలిచిన వీరందరిని ముఖ్య అతిథుల చేతులమీదుగా శాలువాలతో, పూలమాలలతో సత్కరిం చారు. ఈ కార్య క్రమంలో పాఠశాల చిన్నారులు ఆద్యంతం అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అందరిని అలరించారు.ఈ కార్య క్రమంలో కేరళ హైస్కూల్ కరస్పాండంట్ ఎం.ఏ బారి, ప్రిన్సిపాల్ సెలీన్ బారీ, చైర్మన్ ఎం.ఏహాది,విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

# కుంభమేళకు 45 లక్షలు..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ ధార్మిక కార్యక్రమం అయిన కుంభమేళ చివరి దశకు చేరుకుంది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అనేక మంది.. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. మరికొందరు ఇప్పటికీ ప్రయాణాలు పెట్టుకుంటున్నారు. వారిలో హైదరాబాద్ వంటి సంపన్న నగరాల నుంచి ఉన్నత వర్గం ప్రజలు భారీగానే ఖర్చు చేస్తున్నట్లు చెబుతున్నారు. భారీగా అంటే మామూలు భారీగా కాదు.. ఏకంగా ఒక్కో ట్రిప్ నకు రూ.15 లక్షల నుంచి రూ.45 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారంట. ఏంటీ.. ఆశ్చర్యంతో నోరెళ్లబెడుతున్నారా.?. అయితే.. ఇంకో విషయం వీళ్లు ఎన్ని లక్షలు పెట్టినా, ప్రయాగ్ రాజ్ కు వెళ్లేందుకు ప్రైవేట్ జెట్లు, హెలీకాప్టర్లు దొరకడం లేదంటా.. అంటే మధ్యతరగతి జనాని సంక్రాంతికి బస్సులు నిండిపోయినట్లు.. కుంభమేళ పుణ్యమా అని అన్ని ప్రైవేట్ జెట్లు ఫుల్ డిమాండ్ తో నడుస్తున్నాయంట.ఇన్నాళ్లు వివిధ కారణాలతో పవిత్ర సంగమంలో స్నానం ఆచరించలేకపోయిన ధనవంతులు.. ఇక ఇప్పుడు సంగమంలో పవిత్ర స్నానం కోసం డబ్బుల్ని నీళ్లలా ఖర్చు చేసేందుకు సైతం వెనుకాడడం లేదంటా. గత కొన్ని రోజులుగా వరుసపెట్టి వస్తున్న ఆర్డర్ల గురించి ఓ బుకింగ్ ఏజెన్సీ చెప్పిందీ విషయం. కుంభమేళ చివరికి చేరుకునేంటప్పటికి.. డిమాండ్ పెరుగుతుందని చెబుతున్న ట్రావెల్ అండ్ బుకింగ్ ఏజెన్సీలు.. గత కొన్ని వారాల్లో హైదరాబాద్‌లోని వ్యాపార, రాజకీయ, టెక్ రంగాలకు చెందిన ప్రముఖుల బుకింగ్స్ తో 25-30 ట్రిప్పుల వరకు ప్రయాగ్ రాజ్ వెళ్లొచ్చినట్లు చెబుతున్నారు. ఇక.. ఈ రెండు రోజులు అయితే.. ధరలు మరింత పెరగగా.. అయినా ఆయా వర్గాలు వెనక్కి తగ్గడం లేదని సమాచారం. పవిత్ర సంగమంలో స్నానం చేసేందుకు ఎంత ఖర్చు పెట్టేందుకైనా సిద్ధపడుతున్నారంట. ఈ డిమాండ్ ను ముందే అంచనా వేసిన కొన్ని సంస్థలు.. వివిధ రకాల విమానాల్ని లీజుకు తీసుకున్నాయంట.హైదరాబాద్ నుంచి ప్రయాగ్‌రాజ్ విమానాశ్రయానికి.. ప్రైవేట్ జెట్ లో వెళ్లేందుకు సుమారు 1 గంట 45 నిమిషాలు పడుతుంది. అక్కడి నుంచి సంగమం దగ్గరే కావడంతో.. ఒక్కరోజులోనే త్రివేణి సంగమంలో స్నానం చేసి వచ్చేయొచ్చు. ప్రస్తుతం ఓ ఏజెన్సీ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి 6 సీట్ల టర్బోప్రాప్ విమానం రెంట్ కు తీసుకోవాలి అనుకుంటే.. రూ.15 లక్షలకు పైగానే చెల్లించుకోవాల్సి ఉంటుంది. అదే 8-సీట్ల జెట్ లో ఓ కుటుంబం వెళ్లి రావాలి అనుకుంటే మాత్రం రూ.30 లక్షలు, పన్నులు చెల్లించాల్సిందే అంటున్నారు. అదే.. ఓ రెండు, మూడు కుటుంబాలు కలిసి వెళ్లాలి అంటే మాత్రం.. 13-సీట్ల జెట్ బుక్ చేసుకుంటున్న ఐశ్వర్యవంతులు ఇందు కోసం రూ.45 లక్షలు చెల్లిస్తున్నారు. కుంభమేళ చివరి దశకు చేరుకోవడంతో.. ఈ ధరలు మరింత భారీగా పెరిగే అవకాశాలున్నాయని పరిశ్రమ నిపుణులు అంచనా వేస్తున్నారు.ధనవంతుల నుంచి వస్తున్న డిమాండ్‌ను బట్టి చూస్తే? ధరలు మరో 20% నుంచి 30% వరకు పెరగడంలో పెద్దగా ఆశ్చర్యం లేదంటున్నారు బెంగళూరుకు చెందిన థంబీ ఏవియేషన్ అఖా గోవింద్ నాయర్. ఆయన సంస్థ మహా కుంభ్ కోసం ప్రభుత్వ అధికారులు, ఫార్మా కంపెనీల అధిపతులు, టెక్ రంగ నాయకులు, రాజకీయ ప్రముఖులకు హెలికాప్టర్లను అద్దెకు ఇస్తోంది. ప్రస్తుత రద్దీ నేపథ్యంలో.. వారి సంస్థ ఒక్క రోజులోనే మూడు నుంచి నాలుగు ట్రిప్పులు నిర్వహిస్తోందని చెప్పారు.
హైదరాబాద్ నుంచి ప్రయాగ్‌రాజ్ విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి ఘాట్ హెలిప్యాడ్ (త్రివేణి సంగమం సమీపంలో) వరకు హెలికాప్టర్‌లో తీసుకెళు _న్నట్లు తెలిపారు.కుంభమేళ నుంచి విమానాశ్రయానికి తిరుగు ప్రయాణంలో ఒక్కో సీటుకు దాదాపు రూ.33,000 ఖర్చవుతుందని తెలుపుతున్నారు. అయితే.. విమానాశ్రయం నుంచి ఘాట్ వరకు దూరం సుమారు 12 కిలోమీటర్లు మాత్రమే. అధిక ధరలున్నా, మహా కుంభ్ డిమాండ్ ఉన్నా.. వ్యాపారం మాత్రం భారీ లాభదాయకంగా లేదంటున్నాయి విమానయాన సంస్థలు. పరిమిత హెలిప్యాడ్‌లు, పార్కింగ్ సమస్యలు వంటి అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. ప్రయాగ్ రాజ్ విమానాశ్రయానికి విమానాల రద్దీ భారీగా ఉండటంతో.. ఒక రాత్రి ఉండాలంటే హెలికాప్టర్లను వారణాసి, అయోధ్య లేదా లక్నోకి తీసుకెళ్లి పార్కింగ్ చేయాల్సి వస్తోందని చెబుతున్నారు. ఇది చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని.. అలా లాభాల్లో భారీగా కోత పడుతున్నట్లు చెబుతున్నారు.





## భక్తులకు అన్నం వడ్డించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు!

▶▶ భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశం!

**సత్తుపల్లి,ఆర్‌సి, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం జిల్లా పెనుబల్లి మండల పరిధిలోని నీలాద్రిస్వామి గుడి వద్ద మహాశివరాత్రి పండుగ సందర్భంగా బుదవారం నిర్వహించిన మహాన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ భక్తులకు అన్నం వడ్డించారు.సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.కాంగ్రెస్ రాష్ట్ర నేత మట్టా దయానంద్,కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## కోరిన కోర్కెలు తీర్చే స్వామి: మాజీ ఎమ్మెల్యే సండ్ర!



**సత్తుపల్లి,ఆర్‌సి, తెలంగాణ ముచ్చట్లు:**
కోరిన కోర్కెలు తీర్చే స్వామి నీలాద్రీశ్వరుడు అని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య బుదవారం అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా పెనుబల్లి మండల పరిధిలోని లంకపల్లి ప్రాంతంలో అడవిలో గల స్వయంభూ నీలాద్రీశ్వరుని దేవాలయంలో మహాశివున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.కాకతీయుల కాలం నుండి పూజలందుకున్న స్వామి అన్నారు.పసుమర్తి వెంకటేశ్వరరావు,కనగాల వెంకటరావు, చెక్కిలాల మోహన్ రావు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధి కొరకు రూ. 50,000 విరాళం



**సత్తుపల్లి, ఆర్‌సి, తెలంగాణ ముచ్చట్లు :**
కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన పొట్రు శ్రీనివాసరావు కుమారులు పొట్రు ప్రవీణ్ - కిరణ్‌లు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పెనుబల్లి మండ లంలో గల నీలాద్రీశ్వరుని ఆలయ అభివృద్ధి కొరకు రూ .50000ను సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా ఆలయ ఈవో పాకాల వెంకట రమణ కి ఇవ్వడం జరిగింది.సండ్ర నాయకులతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకొని,ఆలయ అభివృద్ధి కొరకు ఆర్థిక సహాయం చేసిన ప్రవీణ్ - కిరణ్ లను అభినందించి ఆ పరమేశ్వర ఆశీస్సులు వారికి ఉండాలని తెలిపారు. వారితోపాటు ఆలయ మాజీ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, మాజీ జడ్పిటిసి సభ్యులు చెక్కిలాల మోహన్రావు, మాజీ ఎంపీపీ అలేఖ్య - వినీల్,మండల నాయకులు చెక్కిలాల లక్ష్మణరావు, మొరంపూడి మధు, మాజీ ఎంపీటీ నాగేశ్వరరావు, గంగవరపు లక్ష్మీ దయాకర్ తదితరులున్నారు.

# సంగమేశ్వరా.. ప్రజలను చల్లంగా చూడవయ్యా..

- తీర్థాలలో శివయ్యకు ప్రత్యేక పూజలు చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- పాల్గొన్న మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, టీజీ ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ప్రఖ్యాత తీర్థాలలోని సంగమేశ్వర స్వామి దేవస్థానాన్ని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం సందర్శించుకున్నారు. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్‌లతో కలిసి.. గర్భగుడిలో సంగమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఉభయ జిల్లాల ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, అందరికీ మంచి జరగాలని ఈ సందర్భంగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు మద్ది కిషోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మార్కె ట్ కమిటీ డైరెక్టర్ భద్రకాళి, పాల్గొన్నారు.




## నేటి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**సత్తుపల్లి,ఆర్‌సి, తెలంగాణ ముచ్చట్లు:**
జరగనున్న నల్లగొండ,వరంగల్,ఖమ్మం వుమ్మడి జిల్లాల ఉపాధ్యయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం అయ్యిందని ఖమ్మం జిల్లా వేంసూరు తహశీల్దార్ బాబ్జీ ప్రసాద్ మీడియాకు బుదవారం తెలిపారు.బుదవారం సాయంత్రానికే పోలింగ్ సిబ్బంది మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 121 వ పోలింగ్ కేంద్రానికి చేరుకోగా వారిని తహశీల్దార్ కలిశారు.మొత్తంగా మండలంలో 65 మంది ఓటర్లు ఉన్నారని బాబ్జీ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఉద్యోగులు హరి ప్రసాద్, అజయ్,యాకూబ్ పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
శివరాత్రి పర్వదినం సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బుధవారం అడ్డాకల్ మండలం కందూరు గ్రామంలో గల స్వయంభు రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయానికి ఎంతో ప్రాశస్తం ఉందని, కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉన్న స్వయంభు రామలింగేశ్వరుని దర్శించుకుంటే ఏకంగా కాశీ విశ్వేశ్వరున్ని దర్శించుకున్నంత పుణ్యం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కందూరుకు మరో చరిత్ర ఉందని ఇక్కడ ఉన్న కల్ప వృక్షాలు మరెక్కడా లేవని ఆయన అన్నారు.

## శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు :**
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం ఆల్వాల గ్రామం లో బుధవారం శివరాత్రి మహోత్సవా కార్యక్రమాన్ని పురస్కరించుకొని.. గ్రామస్తులు,భక్తులు దేవాలయంలో తెల్లవారు జాము నుండి నిండు ఉపవసలతో, భక్తి శ్రద్ధలతో బజనల పాటలతో మహాశివుడినీ కొలిచి అభిషేకించారు.అనంతరం గ్రామస్తులు శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టి.. కార్యక్రమానికై గ్రామ పొలిమేర దగ్గరలో ఉన్న పుట్టమన్ను తీసుకొచ్చి తదుపరి కళ్యాణ మహోత్స వాన్ని ఘనంగా నిర్వహించి.. జాగర కార్యక్రమం లో పాల్గొన్నారు.. శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని చూడటానికే గ్రామస్తులు, భక్తులతో దేవాలయం కెక్కిరిసిపోయింది.

## డిప్యూటీ సీఎం భట్టితో కలిసి ప్రత్యేక పూజలు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలోని శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి, పల్లిపాడు గ్రామంలోని శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయాలను సందర్శించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని స్నానాల లక్ష్మీపురం దేవాలయం వద్ద ఎంపీ కలుసుకున్నారు. ఆ తర్వాత రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఉచిత అల్పాహార సెంటర్‌ను ఎంపీ రఘురాం రెడ్డి ప్రారంభిం చారు.ఈ కార్యక్రమాల్లో..రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండలాధ్యక్షులు వడ్డే నారాయణరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని



జైపాల్, ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీను, సీనియర్ నాయకులు రాంపుడి రోశయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బీడీకే.రత్నం, నాయకులు దొడ్డా పుల్లయ్య, దార్నా రాజశేఖర్, ఈవోలు హరిచంద్ర శేఖర్, ఆర్.శ్రీకాంత్, ఆలయ చైర్మన్లు దొడ్డా ఉషారాణి పుల్లయ్య, తాటిపల్లి లలిత శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హర హర మహాదేవ.. శంభో శంకరా..



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని.. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి బుధవారం తెల్లవారుజామున.. 4 గంటలకే ఆ పరమ శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామంలోని స్వయంభూ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవాలయాన్ని సందర్శించారు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి.. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. సుగంధ ద్రవ్యాలతో కూడిన పంచామృతాభిషేకం జరిపించారు. దుర్గమ్మ వారు, భువన సుందరి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉభయ జిల్లాల ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా కోరుకున్నారు. కార్యక్రమంలో.. ఆలయ కమిటీ చైర్మన్ రావు గంగాధరరావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు సంఖ్యలో పాల్గొనగలరు

## ఎల్లలు దాటేలా ఏడుపాయల వనదుర్గమ్మ జాతర





- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి
- రాష్ట్ర జిల్లా ప్రజలు పాడిపంటలు, సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలి
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- ప్రభుత్వం నుంచి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు:**
శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతిష్టాత్మక మహిమాన్విత ఏడుపాయల దుర్గ భవాని మాతను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబం సమేతంగా పట్టు వస్త్రాల సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఇంతకుముందు జిల్లా కలెక్టర్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎల్లలు దాటేలా ఏడుపాయల వనదుర్గమ్మ జాతర జరగాలన్నారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం లోని నాగసానిపల్లి గ్రామంలో ఉన్న ప్రతిష్టాత్మక మహిమాన్విత ఏడుపాయల జాతర శివరాత్రి మొదలు కొని మూడు రోజులు జరుగుతుందని ఈ జాతరకు అని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్, త్రాగునీరు, విద్యుత్, పరిశుభ్రత కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలన్నారు. భక్తులందరూ మూడు రోజులు పాటు జరిగే జాతరలో ప్రశాంతంగా దర్శనాలు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. రాష్ట్ర, జిల్లా ప్రజలు పాడిపంటలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## లోక కళ్యాణం కోసం పంచామృత అభిషేకం : రామసహాయం,మువ్వాలు!

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**
సత్తుపల్లి పట్టణంలోని గుడిపాడు రోడ్డులో గల నీలకంఠేశ్వరు నిస్వామి దేవాలయంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి,రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ఛైర్మన్ మువ్వా విజయబాబు లు బుదవారం ప్రత్యేక పూజలు చేశారు.మహాశివరాత్రి పర్వదినాన లోక కళ్యాణం కోసం స్వామి వారికి పంచామృత అభిషేకం చేయించారు.ఆలయ కమిటీ నిర్వాహకులు మువ్వాకు, రామసహాయంకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

## చెన్నకేశవస్వాముల సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా దంపతులు!





-మట్టా దంపతులకు నూతన వస్త్రాలు బహుకరించిన మహిళలు!

**సత్తుపల్లి,ఆర్‌సి, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మంజిల్లా వేంసూరు మండల కేంద్రంలో మల్లెల్లి నరసింహస్వామి ఆధ్వర్యంలో బుదవారం మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన చెన్నకేశవ స్వాముల సేవా వేడుకలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పాల్గొన్నారు.రాగమయి తో పాటు భర్త రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని ఉత్సవ దేవతామూర్తులకు పూజలు చేసారు.కొద్దిసేపు ప్రజలతో మమేకమై ఆధ్యాత్మిక విషయాలు చర్చించారు.అనంతరం మహిళలు మట్టా దంపతులకు నూతన వస్త్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ మహ్మద్ ఫైజుద్దీన్, మాజీ జెడ్పీటీసీ బొమ్మన బోయిన వెంకటేశ్వరరావు,మట్టా యువసేన నేత ఫకృద్దీన్,కరుణాకర్ రెడ్డి,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, మర్లపాడు మాజీ ఎంపీటీసీ రాఘవరెడ్డి,వెల్ది జగన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్వీశ్వరా..అందరినీ దీవించయ్యా




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
పెనుబల్లి మండలంలోని నీలాద్వీశ్వర స్వామివారి ఆలయాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి.. బుధవారం ఉదయం సందర్శించారు. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి నీలాద్రిశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అందరిపై ఆ శివపార్వతుల చల్లని దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో పాకాల వెంకట రమణ, ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.





### ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి

## ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లు పూర్తి

**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లా కేంద్రంలో ఐడిఓసి కార్యాలయంలో బుధవారం పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై ఈ ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ నిర్వహించే అధికారులకు పూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల నిర్వహణలో ఓటర్లు స్వచ్ఛందంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా ఓటు హక్కు వినియోగానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీ.ఓ, ముగ్గురు ఓ.పీ.ఓల చొప్పున నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియను జరిపిస్తుందని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చడం జరుగుతుందన్నారు. పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ తగు సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవోలు తూప్రాన్ జయ చంద్రారెడ్డి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, డిఇఓ రాధా కిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి సంబంధిత పోలింగ్ నిర్వహించే సిబ్బంది పాల్గొన్నారు.

## నేరడ శివాలయంలో స్నాన ఘట్టం ప్రారంభం



**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**

చింతకాని మండలం నేరడ గ్రామంలోని శివాలయంలో స్నాన ఘట్టం ఏర్పాటు చేసేందుకు తన వంతుగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇటీవల రూ.3 లక్షల రూపాయలను విరాళం ఇవ్వగా.... ఆ స్నానఘట్టాన్ని మహా శివరాత్రి సందర్భంగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరింపజేశారు. అనంతరం శివాలయంలో దయాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మంకెన రమేష్, ఆలస్యం నాగేశ్వరరావు, ఆలస్యం నరసింహారావు, మందనపు శీను, నున్న తాజుద్దీన్, మంకెన నాగేశ్వరరావు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో అంతే...?

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, (న్యూస్ 10):**

అధికారంలో లేనప్పుడు కనీసం కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి ఎటువంటి ప్రయత్నం చేయరు. అంతెందుకు తమకు తాము గెలిచేందుకు కూడా వారి సామాజికవర్గంతో పాటు చేసిన పనులు కూడా సహకరించవు. కానీ పార్టీ అధికారంలోకి రాగానే తమకు మంత్రి పదవులు కావాలంటూ గొంతు చించుకుంటారు. అది కాంగ్రెస్ లోనే సాధ్యం. పదేళ్ల పాటు గెలుపునకు దూరంగా ఉన్న నేతలు ఇప్పుడు అధికారంలోకి రాగానే తాము ఇరగదీసే నేతలమంటూ, తమకు అన్యాయం చేస్తున్నారంటూ సొంత పార్టీపైనే విమర్శలకు దిగడం విడ్డూరమన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అధికారంలోకి తీసుకు వచ్చేందుకు మీరు ఏం చేశారన్న ప్రశ్నకు మాత్రం వారి వద్ద సమాధానం ఉండదు.. 2004, 2009 ఎన్నికల్లో వరసగా సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలిచిన అంజనీకుమార్ యాదవ్ ఇప్పుడు సొంత పార్టీ పై విమర్శలకు దిగడం పై సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి. 2014 నుంచి మళ్లీ ఆయన గెలవలేదు. అప్పుడు కాంగ్రెస్ గాలివాటంలో గెలిచిన అంజనీకుమార్ యాదవ్ కాంగ్రెస్ 2023 లో అధికారంలోకి రాగానే ఆయన కుమారుడికి రాజ్యసభ పదవిని ఇప్పించుకున్నారు. ఇప్పుడు ఆయనలో మళ్లీ అసంతృప్తి తలెత్తింది. అందుకు కారణం తనకు మంత్రి పదవి ఇవ్వడం లేదనే. ఒకే ఇంట్లో ఇంతమందికి పదవులు ఇచ్చుకుంటూ పోతే ఎలా అని కాంగ్రెస్ శ్రేణులే ప్రశ్నిస్తున్నాయి. అంత ఓటు బ్యాంకు ఉన్న నేత అయితే 2023 ఎన్నికల్లో హైదరాబాద్ నగరంలో ఒక్క సీటును కూడా ఎందుకు కాంగ్రెస్ కు తెచ్చి పెట్టలేకపోయారని కొందరు కాంగ్రెస్ కార్యకర్తలే ప్రశ్నిస్తున్నారు... వనపర్తి మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి కూడా అంతే. ఆయన 2014లో వనపర్తి నుంచి గెలిచారు. తర్వాత ఆయన ఇక గెలవలేదు. కానీ సొంత పార్టీ ఎమ్మెల్యేపైనే ఆయన విమర్శలకు దిగారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మేఘారెడ్డి పై అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. చిన్నారెడ్డి సీనియర్ లీడర్. అయితే ఆయన పార్టీలో చర్చించాల్సిన అంశాలు మీడియా సమావేశం పెట్టి మరీ సొంత పార్టీ ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడాన్నిపలువురు తప్పుపడుతున్నారు. కేవలం పదవుల కోసమే పార్టీ నాయకత్వాన్ని బ్లాక్ మెయిల్ చేసే ఉద్దేశ్యంతో ఈ సీనియర్లు ప్రయత్నిస్తున్నారని, కాంగ్రెస్ లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ కావడంతో వీరు ఎన్ని మాటలు మాట్లాడినా వీరిపై చర్యలు ఉండవు. ప్రజలు తిరస్కరించిన నేతలు తమకు దొడ్డిదారిన పదవులు కావాలంటూ పార్టీ నాయకత్వాన్ని బెదిరించడంతో పాటు పార్టీ ప్రతిష్టను దిగజార్చడం ఎంత వరకూ



సబబని పలువరు కాంగ్రెస్ శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. ఇక చిన్నారెడ్డి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వేరే ప్రతిపక్షం అక్కర్లేదు. ఆ పార్టీ నేతలే విమర్శిస్తున్నారు. సీనియర్లు అలుగుతారు. బహిరంగ ఆరోపణలు చేస్తారు. ఈ స్థాయిలో వేరే పార్టీ నేతలు కూడా చేయబోరు. అందుకే కాంగ్రెస్ నిత్యం కుమ్ములాటలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుందనే ఆరోపణలు వినిపిస్తుంటాయి. తాజాగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి, కాంగ్రెస్ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డి వనపర్తిలో మాట్లడుతూ చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపుతున్నాయి. ఏకంగా క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడే క్రమశిక్షణ తప్పారని కొందరంటే, ఉన్నది ఉన్నట్లు ధైర్యంగా మాట్లడారని మరికొందరంటున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని సొంత పార్టీ ఏర్పాటు చేసిన ప్రభుత్వంపైనే తీవ్ర ఆవేదనతో మండిపడ్డారు చిన్నారెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతున్న విధానం అద్దం పడుతోందని ఆరోపించారు. మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డితో 90లక్షల రూపాయలు ఖర్చుపెట్టించారని అన్నారు. ఓట్లు కొనుగోలు చేసే క్రమంలో ఎంపీటీసిలకు, జడ్పిటిసిలకు ఒక్కొక్కరికి 5 నుంచి 10లక్షలు జీవన్ రెడ్డితో ఇప్పించి నిండా ముంచేశారని కామెంట్స్ చేశారు. చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రధాన ప్రతిపక్షం అయిన బిఆర్ఎస్‌కు ఆయుధంగా మారాయి. ఇదే అంశంపై మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత హరీష్ రావు ఎక్స్ వేదికగా చిన్నారెడ్డి వీడియోను పోస్ట్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కార్నర్ చేశారు. ఇందిరమ్మ రాజ్యం.. పోలీసు రాజ్యమైంది, మా కార్యకర్తల నుంచి నాయకుల దాకా అక్రమ కేసులు, వేధింపులు సర్వసాధారణమై పోయాయి. ఈ ఆరోపణలు వాస్తవమని కాంగ్రెస్ నాయకుడైన చిన్నారెడ్డి వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతున్నది. అని హరీష్ రావు మండిపడ్డారు. ఆయన పోస్టు చేసిన పోస్టులో ఏముందంటే...'పోలీసులు కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఇంటి కావలికారుల్లాగా పని చేస్తున్నారు. ఎమ్మెల్యే కేసు పెట్టుమంటే పెట్టాలె, తీసేయమంటే తీసేయాలె అనే స్థాయికి దిగజారారు. గతంలో ఎన్నడూ ఒక ఎమ్మెల్యేకు అధికారులు ఇంతగా భయపడిన దాఖలాలు లేవు. నా 46ఏండ్ల రాజకీయ జీవితంలో ఇంత దారుణంగా పోలీసులు, అధికారులు ఎన్నడూ ప్రవర్తించలేదు" అని చిన్నారెడ్డి బహిరంగంగా ప్రభుత్వ తీరును ఎండగట్టారు. కొందరు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని బీఆర్ఎస్ ముందు నుంచి చెబుతున్నది నిజమేనని నాడు జగిత్యాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, నేడు వనపర్తిలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు తేటతెల్లం చేస్తున్నాయి.రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులు, అధికారుల తీరు ఇట్లా ఉంటే, రేవంత్ రెడ్డి నాయకత్వంలో నోట్ల రాజకీయం నగ్న తాండవం చేస్తోందని చిన్నారెడ్డే అంగీకరించారు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డితో రూ.90 కోట్లు ఖర్చు పెట్టించారని, ఓట్లు కొనుగోలు చేసే క్రమంలో ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు 5నుంచి 10లక్షల వరకు ఇస్తామని హామీ ఇచ్చి, రెండున్నర లక్షలు మాత్రమే ఇచ్చారని చిన్నారెడ్డి చెప్పడం బీఆర్ఎస్‌కు మంచి అస్త్రం ఇచ్చినట్టు అయింది. చిన్నారెడ్డి చేసిన కామెంట్స్‌ను హరీష్ పోస్టు చేస్తూ..."ఈడీలు, సీబీఐలు, ఐటీలు, ఎన్నికల్ కమిషన్లు ఎందుకు ఈ విషయంపై నోరు మెదపడం లేదు? సుమోటోగా తీసుకొని కేసులు ఎందుకు పెట్టడం లేదు? బీఆర్ఎస్ నాయకులపై నిరాధారమైన కేసులు పెట్టటంలో చూపించే అత్యుత్సాహం ఆధారాలున్నా, స్వయంగా క్యాబినెట్ ర్యాంకులో ఉండి, ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ నాయకుడే చెబుతున్నా ఎందుకు పెట్టడం లేదు? కాంగ్రెస్ మార్కు ప్రజాపాలన, రాజ్యాంగ పరిరక్షణ అంటే ఇదేనా? రాజ్యాంగం చేతిలో పట్టుకొని తిరిగే రాహుల్ గాంధీ ఏ విధంగా సమర్థిస్తారు? ఏం సమాధానం చెబుతారు? బడే భాయ్, ఛోటే భాయ్ బంధానికి ఇంతకంటే సాక్ష్యం ఏం కావాలి? బిజేపీ, కాంగ్రెస్ చీకటి ఒప్పందానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? వెంటనే కేసులు పెట్టి, విచారణ జరపాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం." అని సోషల్ మీడియా వేదికగా సవాల్ చేశారు. ఇలా చిన్నారెడ్డి చేసిన కామెంట్స్‌ను ఆయుధంగా చేసుకొని రేవంత్ రెడ్డి సర్కాను మాజీ మంత్రి బిఆర్ ఎస్ నేత హరీష్ రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. మాపై కేసులు పెట్టి, అరెస్టులు చేసే రేవంత్ రెడ్డి , ఇప్పుడు తమ పార్టీ సీనియర్ నేత బహిరంగంగా చేసిన ఆరోపణలపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. మీపార్టీలో ఓట్లు కొనేందుక కోట్లు ఖర్చు చేసారని మీ పార్టీ నేత చెబుతుంటే ఎందుకు కేసులు కట్టరని నిలదీశారు. బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోరని డిమాండ్ చేసారు హరీష్ రావు. మొత్తానికి సొంత పార్టీలో చిన్నారెడ్డి పెట్టిన చిచ్చుతో బిఆర్ఎస్ అస్త్రాలు సంధిస్తోంది.

# సోషల్ ఇన్ ఫ్లూయెర్స్‌కు దిమ్మ తిరిగే షాక్...

**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు :**

సోషల్ మీడియాలో లక్షలాది ఫాలోవర్స్, సబ్ స్క్రైబర్స్ ఉన్న వాళ్లు తాము ఏది చేసినా చెల్లుతుంది అనుకుంటున్నారు. ఆడిందే ఆట పాడిందే పాట.. అడిగేవారు ఎవరూ లేరనుకుంటున్నారు. రాత్రికి రాత్రే ఫుల్ డబ్బులు సంపాదించాలనుకుంటున్నారు. అందుకే బెట్టింగ్ యాప్స్ ను గేమింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్నారు. నిజానికి ఏపీ, తెలంగాణలో ఆన్ లైన్ బెట్టింగ్స్, గేమింగ్స్ పై బ్యాన్ ఉంది. అయినా సరే ఈ బ్యాన్ మమ్మల్ని ఏం చేస్తుందని అనుకుంటున్నారు. ఎవరికీ బెదిరేదే లేదనుకుంటున్నారు. సీన్ కట్ చేస్తే ఇదీ లోకల్ బాయ్ నాని పరిస్థితి. బెట్టింగ్ ప్రమోషన్స్ చేస్తూ అరెస్టై రిమాండ్ లో ఉన్నాడు.చిన్న గేమ్ ఆడండి.. చిటికెలో సంపాదించండి. బెట్టింగ్ ఆడేందుకు మేమే మొదట డబ్బులు వేస్తాం. డోంట్ వర్రీ.. ఆడండి సంపాదించండి. ఇవీ ఏ సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఓపెన్ చేసినా ఫాలోవర్లు ఎక్కువగా ఉన్న వారు చేస్తున్న పని. ఈజీ మనీకి అలవాటు పడి.. జనాలందరినీ ఈ రొంపిలోకి దింపే ప్రయత్నాలు ఇటీవల పెరిగిపోయాయి. యూట్యూబ్, ఇన్ స్టా, ఈః, గూగుల్ నుంచి వచ్చే డబ్బులతో సంతృప్తి పడకుండా.. జనాలను ఆన్ లైన్ బెట్టింగ్ లకు, గేమింగ్ లకు, గ్యాంబ్లింగ్ లకు, డేటింగ్ లకు అలవాటు చేస్తున్నారు. తాజాగా లోకల్ బాయ్ నాని అరెస్ట్ తో సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ల ఆటలు ఇక సాగబోవని రుజువైంది.రండి వచ్చి ఆడండి.. అంటూ తలా కొంత మొత్తం ముందే ఇచ్చి ఇష్టంలేని వారిని కూడా ఈ కూపంలోకి లాక్కురావడం వేరు. రెండింటికీ చాలా తేడా ఉంది. బలవంతంగా ఈ ఆన్ లైన్ బెట్టింగ్ లోకి దింపే బ్యాచులు ఎక్కువవుతున్నాయి. సోషల్ మీడియాలో ఏది చూసినా అయితే బెట్టింగ్.. లేదంటే డేటింగ్ యాప్స్ ప్రమోషన్ చేసే వాళ్లే ఎక్కువగా కనిపిస్తున్నారు. లోకల్ బాయ్ నాని విశాఖకు చెందిన యూట్యూబర్. చేపలు పట్టడం వృత్తి. అవే సముద్రం వీడియోలు తీస్తూ జనంలో మంచి క్రేజ్ సంపాదించుకున్నాడు. కానీ ఈ మధ్య బెట్టింగ్ ప్రమోషన్స్ షురూ చేయడంతో అది సజ్జనార్ దృష్టికి వెళ్లింది. దీంతో ఆ వీడియోను ట్యాగ్ చేస్తూ మీరు డబ్బు సంపాదించుకోవాలంటే అనేక మార్గాలు ఉన్నాయని, ఇవేం దిక్కుమాలిన పనులు అంటూ పోస్ట్ పెట్టారు. ఇప్పటికైనా సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లను ఆపండి అంటూ ట్వీట్ చేశారు సజ్జనార్. ఈ పోస్ట్ వైరల్ కావడంతో యూట్యూబర్ లోకల్ బాయ్ నాని రియాక్ట్ అయ్యాడు. కానీ అప్పటికే సమయం మించిపోయింది. ఇకపై బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయనని, ప్రమోట్ చేస్తే సోషల్ మీడియా నుంచే శాశ్వతంగా తప్పుకుంటానని చెప్పాడు నాని. ఈయనలో మార్పు వచ్చినందుకు సజ్జనార్ ప్రశంసించారు కూడా.సోషల్ మీడియా ముసుగులో ఏది చేసినా చెల్లుతుందని చాలా మంది అనుకుంటున్నారు. లక్షల సంఖ్యలో ఫాలోవర్లు ఉన్న వారి సంగతి చెప్పక్కర్లేదు. యూట్యూబ్, గూగుల్, పెయిడ్ ప్రమోషన్స్, అఫిలియేట్ మార్కెటింగ్ ఇలా రకరకాల రూపాల్లో సోషల్ మీడియా నుంచి డబ్బులు వస్తున్నా.. చాలా మంది సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు ఇంకా అత్యాశకు పోతున్నారు. ఎక్కువ కమిషన్లు వచ్చే పనులు చేస్తున్నారు. ఏపీ తెలంగాణలో ఆన్ లైన్ బెట్టింగ్స్, గేమింగ్స్ బ్యాన్ ఉన్నా సరే.. నిస్సిగ్గుగా ప్రమోషన్స్ చేస్తున్నారు. రండి ఆడండి గెలుచుకోండి అంటున్నారు. తీరా చూస్తే మొదట్లో బాగానే డబ్బులు వస్తుంటాయి.రైట్ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ల విషయానికి వద్దాం. కొందరు ట్రావెలింగ్ చేస్తూ లశ్రీనీణబ పెడుతున్నారు. ఇంకొందరు తాము చేసే పనులనే వీడియోలుగా తీసి పెడుతున్నారు. ఒక్కొక్కరికి ఒక్కో ట్యాలెంట్ ఉంది. అయితే ఇందులో కొందరు చాలా తెలివి మీరుతున్నారు. ఈ డబ్బులు సరిపోవడం లేదని ఎక్కువ కమిషన్లు ఇచ్చే ఆన్ లైన్ బెట్టింగ్, గేమింగ్స్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్నారు. షార్ట్ ఫిల్మ్ పెడుతున్న వారైతే డేటింగ్ యాప్ లను పరిచయం చేస్తున్నారు. ఫుల్ సెక్యూరిటీ అంటున్నారు. కుటుంబాలను నాశనం చేసేందుకు ఇదే సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లు ప్రత్యక్షంగానే కారణమవుతున్నారు. జనాల చావులకు కారణమవుతున్నారు. ఎవరు చస్తే మాకేంటి అనుకున్న ధోరణితోనే పరిస్థితి ఇక్కడిదాకా వచ్చింది. ఇకపై ఆటలు సాగబోవంటూ పోలీస్ డిపార్ట్‌మెంట్ స్ట్రాంగ్ గానే వార్నింగ్ ఇస్తోంది. అంతే కాదు.. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేయొద్దంటూ మరికొందరు సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లు ఎంత ప్రయత్నించినా వర్కవుట్ కావడం లేదు.ప్రభుత్వాలు ఒకవైపు ఆన్ లైన్ బెట్టింగ్



లను కట్టి చేస్తుంటే.. ఇంకోవైపు ఈ సోషల్ కేటుగాళ్లు రెచ్చిపోతూ ప్రమోట్ చేస్తూ అందరినీ అందులోకి లాగుతున్నారు. ఈః, ఇన్ స్టాగ్రామ్, యూట్యూబ్ ఇలా ఏది ఓపెన్ చేసినా ఇవే పనికిమాలిన ప్రమోషన్లు కనిపిస్తున్నాయి. ఇక చూస్తూ ఊరుకోబోమని పోలీసులు డైరెక్ట్ గానే వార్నింగ్స్ ఇస్తున్నారు. ఇది వరకు ఇలా బెట్టింగ్స్ ప్రమోట్ చేసిన వారి వీడియోలు, వారి వివరాలు సేకరిస్తున్నారు. తాము లక్షలకు లక్షలు సంపాదించామని ఫేక్ వీడియో తీసి పెడుతుంటారు. సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లను సోషల్ మీడియా వరకే ఆపేయాలి. ఆ ఫాలోయింగ్ అక్కడివరకే ఉండాలి. తప్పుదోవ పట్టించే వారు చెప్పే విషయాలను నిజజీవితం లోకి తీసుకుంటే మొదటికే మోసం వస్తుందన్నది గ్రహించాలి.ఆలిండియా గేమింగ్ ఫెడరేషన్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫాంటసీ స్పోర్ట్స్, పలు గేమింగ్ కంపెనీల సీఈఓలు, ఇంటర్నెట్ సర్వీసు ప్రోవైడర్లు, టెలికాం సర్వీసు ప్రొవైడర్లు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికాం ప్రతినిధులతో ఇటీవలే మీటింగ్ కూడా పెట్టి స్ట్రిక్ట్ గా చెప్పేశారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌కు బానిసలై పలువురు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. గేమింగ్ సంస్థలు జియో ఫెన్సింగ్ పాటించకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. నిషేధిత గేమింగ్ యాప్‌ల్లో బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారిపై 1930కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పిలుపునిచ్చింది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU



## ఢిల్లీ సిఎంను పదవి నుండి తొలగించాలి

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**
మాలమహానాడు ఆఫ్ ఇండియా ముఖ్య నాయకుల సమావేశం శంబునిపేట చౌరస్తాలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మన్నే కరుణాకర్ అధ్యక్షతన జరిగింది ముఖ్య అతిది గా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి హాజరు అయి ప్రసంగించారు ఢిల్లీ సి ఎం డా బి ఆర్ అంబేద్కర్ ను అవమానం చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు సి ఎం ఆఫీస్ లో ఉన్నటువంటి డా అంబేద్కర్ భగత్ సింగ్ ఫొటోలు తీసివేసిన సి ఎం ను ముఖ్య మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు బీజేపీ మనువాద నాయకుల ఫొటోలు పెట్టు కోవడం సిగ్గు మాలిన చర్య అన్నారు రాజ్యాంగానికి విరుద్దంగా ప్రవర్తించిన బీజేపీ కి తగిన గుణపాఠం చెప్పాలన్నారుఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉసిల్ల మల్లయ్య జిల్లా కార్యదర్శి కారు శ్రీపాల్ మగ్గిడి వెంకటస్వామి పాల్గొన్నారు.

## దేవ దేవుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి



**ధర్మారం - తెలంగాణ ముచ్చట్లు :**
ప్రజలపై ఆ దేవదేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మారం మండలంలోని మేడారం అమరేశ్వర స్వామి ఆలయంలో, రచ్చపల్లిలోని సాంబ మూర్తి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసి , ప్రభుత్వ విప్ ను శాలువాతో ఘనంగా సన్మానం చేసారు. ఆనంతరం విప్ మాట్లాడుతూ శివయ్య ఆశీస్సులు ఎప్పటికీ ప్రజల వెంట ఉంటాయని అదే విధంగా కాంగ్రెస్ పార్టీతొనె పట్ట భద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయమని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు కూడా ఆయన మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు



**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
హనుమకొండ మహాశివరాత్రి సందర్భంగా హనుమకొండలోని శ్రీ భద్రకాళి అమ్మవారిని, వేయి స్తంభాల గుడిలో మహా శివలింగాన్ని దర్శించుకుని కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, హనుమకొండ జిల్లా సగర యువజన సంఘం అధ్యక్షులు కొడిపాక గణేష్ కుమార్ సగర,ఐదవ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు, తెలంగాణ రాష్ట్ర సగర మహిళ సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సోమ కరుణశ్రీలు పాల్గొన్నారు.

## ఏకాంబరనాథ స్వామి ఆలయంలో
# శివరాత్రి వేడుకలు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
కేపిహెచ్ బి కాలనీ, రోడ్ నెంబర్ 3 లోగల శ్రీచక్ర అధిష్టాన కామాక్షి సమేత ఏకాంబరనాథ స్వామి దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తుల సందడి మధ్య, ఆలయం ఆనందోత్సాహంగా మారింది. అర్చకులు తెల్లవారుజాము నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్నారు. భక్తులు క్యూలైన్లో భక్తిశ్రద్ధలతో బార్లు తీరారు. వారి సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ఆలయ చైర్మన్ పివి శ్రీ రమణ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా, ఆలయం చుట్టూ రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించింది. భక్తులు ఈ దివ్యమైన క్షణాలను ఆస్వాదిస్తూ, స్వామివారిని దర్శించుకుంటున్నారు.

# ఘనంగా ముక్తీశ్వర కళ్యాణం

- శివ నామ స్మరణతో మార్మోగిన దేవాలయం
- పట్టు వస్త్రాలు సమర్పించిన కలెక్టర్
- కొట్టచ్చినట్లుగా నిర్వహణ లోపం
- భారీ బందోబస్తు




**కాళేశ్వర, తెలంగాణ ముచ్చట్లు :**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయం శివ నామ స్మరణ మార్మో గింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కుని మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చతిస్గడ్, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా భక్తులకు పవిత్ర త్రివేణి సంగమలో పుణ్య స్నానలు ఆచరించి గోదావరి నదిలో సైకిత లింగాల చేసి శివ ఆరాధించరు అనంతరం దేవాలయ చేరుకొ ని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామీ ఆలయ గోదావరి జలాలతో అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారి కుంకుమ అర్చన వంటి కార్ర్యమాల చేశారు.

**ఘనంగా ముక్తీశ్వర కళ్యాణం**
మహా శివరాత్రి సంద్భంగా అయాలయ లో శ్రీ మక్తిశ్వర శుభానంద దేవీ కళ్యాణ మహొత్స వం వేదమంత్రాల సాక్షిగా మంగళవాయిద్యాల మధ్య కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. ఈ కల్యాణికి స్వామీ వారి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శేషవస్రాలు సమర్పించారు. ఆలయ అ ర్చకులు కల్యాణ ఘనంగా నిర్వహించారు. అనంతర గోదావరి దేవికి మహారతి కార్యక్రమం చేశారు. ఆలయం దగ్గర నుండి మంగళవా యిద్యాల మధ్య గోదా వరికి చేసురుకొని గోదా వరికి మాతకు చీరసారి సమర్పించారు. మహా శివరాత్రి కి కాలేశ్వరం గోదావరికి మొదటిసారి గా ఈ గంగా హారతి నిర్వహించడం ఇదే మొదటి సారి రాత్రి 12 గంటలకు లింగోద్భవం చండీ హెూమం కాలరాత్రి పూజలు నిర్వహించారు.

**కొట్టచ్చినట్లుగా నిర్వహణ లోపం**
మహాశివరాత్రి ఏర్పాట్ల విషయంలో అధికా రుల నిర్లక్ష్యం కొట్టాచినట్లు కనిపిస్తుంది. మహాశివ రాత్రి సందర్భంగా దర్శనానికి వచ్చిన భక్తులకు సరైన క్యూలైన్లు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సరైన క్యూ లైన్లు లేక రాజగోపురం ముందు భాగం నుండి రోడ్లపై క్యూ పద్దతిలో నిలబడి దర్శనం కోసం సుమారు రెండు గంటలసేపు భక్తులు వేచి ఉన్నారు రోడ్లపై భక్తులకు కాళ్లు కాలుతూ ఇలా వేచి ఉండడం భక్తులు ఆగ్ర హానికి గురయ్యారు. వచ్చిన భక్తులు గోదావరి దగ్గర సరైన చలవ పందిర్లు బట్టలు మార్చు కోవడానికి గదులు లేకపోవడం ఏర్పాట్లు అంతంత మాత్రంగానే ఉన్నట్లు భక్తులు తెలిపారు.

**భారీ బందోవస్తు**
మహాశివరాత్రికి పోలీసులు ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు జరగకుండా భారీ బందో బస్తులు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ జామ్ కాకుం డా పార్కింగ్లో ఇబ్బందులు కలగకుండా సుమారు 200 మంది సిబ్బందితో బందో బస్తులు చేశారు.

# పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి






**పెద్దపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**
ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష సూచించారు. బుధవారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన సామాగ్రి సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందజేసే కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగిందని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లాలో 36 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 14 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో దాదాపు 31 వేల పట్టభద్ర ఓటర్లు, 1100 ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని అన్నారు. సజావుగా పోలింగ్ జరిగేందుకు సహాయ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేసామని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరా, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. ఎండలు దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రజలకు అవసరమైన చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్, ఇతర సౌకర్యాలు కల్పించామని అన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రాడ్యుయేట్స్, ఉపాధ్యాయ ఓటర్లందరూ తప్పనిసరిగా ఫిబ్రవరి 27న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.

జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డి.వేణు, రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి జిల్లా రవాణా అధికారి రంగారావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేలాల మల్లికార్జున స్వామి ఆలయం సందర్శించిన సీపీ



**పెద్దపల్లి - తెలంగాణ ముచ్చట్లు :**
రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్,(ఐజి) జైపూర్ మండలం వేలాల మల్లికార్జున స్వామి ని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ లతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... మహాశివరాత్రి సందర్భంగా వేలాల జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖ ల సమన్వయం తో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జాతరకి వచ్చిన భక్తులు వంట వండుకోవడానికి వెలిగించిన పొయ్యిలు వంట అయిపోగానే వెంటనే ఆర్పీ వేయాలి. అదే విదంగా బోనాలు వండి దీపాలు పెట్టడం జరుగుతుంది చుట్టూ ఎండిన గడ్డి ఎండిన ఆకులు ఉన్నాయి. కావున అనుకోని ప్రమాదం జరిగే అవకాశం ఉందని, జాగారం ఉండేవారు తప్పకుండా తెలివితో ఉండి దీపాలను గమనిస్తూ ఉండాలని, ఈ విషయం లో ప్రజలు కూడా సహకరించాలని సీపీ భక్తులకు ప్రజలకు సూచించారు. ఆలయంలో దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి వరుస పద్ధతిలో అనుమతించడం జరుగుతుందని, దర్శనం కి వచ్చి వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, ప్రజలు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవుని శీఘ్ర దర్శనం జరిగిందని ఒక మంచి అనుభూతి తో ఆనందంగా వెళ్లే లాగా చూడాలని అధికారులకు సూచించారు. వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా పార్కింగ్ నిర్వహించడం జరిగిందని తిరిగి వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, సీఐ శ్రీరాంపూర్ వేణు చందర్, ఆర్ ఐ సంపత్, ఎస్ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని స్కూళ్లలో తెలుగు కంపల్సరీ

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో తెలుగు సబ్జెక్ట్ తప్పనిసరిగా బోధించాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్, ఇతర బోర్డు అనుబంధ పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతుల విద్యార్థులకు తెలుగు తప్పనిసరిగా సబ్జెక్టుగా అమలు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. 9వ తరగతి విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరం నుంచి, పదో తరగతి విద్యార్థులకు 2026-27 నుంచి ఈ అమలు చేసేలా చూడాలని విద్యాశాఖకు సూచించింది. కాగా పాఠశాలల్లో తెలుగును తప్పనిసరిగా బోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం 2018లో తెలంగాణ చట్టాన్ని తీసుకువచ్చింది. అయితే, గత ప్రభుత్వం వివిధ కారణాల వల్ల పాఠశాలల్లో తెలుగు బోధనను పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయింది. రాష్ట్రంలో గతేడాది అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు అమలుకు పూర్తిస్థాయి చర్యలు తీసుకువచ్చింది. తదనుగుణంగా యాజమాన్యంతో సమావేశం నిర్వహించి, రాబోయే విద్యా సంవత్సరం నుంచి అఃఇ, ఎఔఇ వంటి ఇతర బోర్డు స్కూళ్లలో కూడా 9, 10 తరగతులకు తెలుగు సబ్జెక్టును బోధించాలనే నిర్ణయాన్ని తాజా ప్రకటన ద్వారా వెల్లడించింది. అయితే బోర్డు విద్యార్థులకు తెలగు సబ్జెక్టును సులభంగా బోధించడానికి 'వెన్నెల' అనే 'సరళ తెలుగు' పాఠ్యపుస్తకాన్ని ఉపయోగించాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి మంగళవారం తెలిపారు. 'సరళ తెలుగు' పాఠ్యపుస్తకాన్ని అమలు చేయడం వల్ల తెలుగు మాతృభాషగాలేని విద్యార్థులకు, ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. సింగిడి స్థానంలో వెన్నల ఇతర సిలబస్ స్కూళ్లలోనూ 100 శాతం తెలుగు సబ్జెక్ట్ అమలు లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 'సింగిడి' పుస్తకాన్ని తీసుకొచ్చిన విషయం తెల్సిందే. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 9, 10 తరగతుల విద్యార్థులకు 'వెన్నెల' తెలుగు పుస్తకాన్ని బోధించాలని తెలిపింది. ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల విద్యార్థులు తెలుగు సబ్జెక్టును సులభతరంగా అర్థమయ్యేలా 'వెన్నెల' విధానాన్ని అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల అధికారులకు సూచించారు.

## శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

**పెద్దపల్లి, తెలంగాణ ముచ్చట్లు ::**
శివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలోని పలు దేవాలయాలు శివనామ స్మరణలతో మర్మోగాయి . ఉదయం 4 గంటల నుంచె వివిధ ఆలయాల్లో శివుడికి అభిషేకాలు ప్రారంభం కాగా ,భక్తులు ఐదు గంటల నుండి దర్శనం కోసం దేవాలయాల్లో భారులు తీరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దేవాలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ధర్మారం మండలం మేడారంలోని అమరేశ్వర స్వామి దేవాలయంలో అభిషేకాలు నిర్వహించేందుకు భక్తులు వేలాదిగా తరలి వచ్చారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో శివ కల్యాణ మహొత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మార్కండేయుడు ,శివాల యం, అభయ ఆంజనేయ స్వామి, మల్లికార్జున స్వామి ఆలయంలొ శివ కల్యాణ మహొత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అదే విధంగా దొంగ తుర్తి, రచ్చపల్లి, ఖిలావనపర్తి, ధర్మారం, గొపాల్ రావు పేట తదితర గ్రామాల్లోని దేవాలయాల్లొ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. శివాలయాల్లో సుప్రభాతం, భక్తులు పంచాక్షరి నామస్వరముతో మారుమ్రోగా యి స్వామి వారి కల్యాణ మహొత్స వాన్ని కన్నుల పండువగా తిలకించారు. అనంతరం స్వామివారికి కానుకలు సమర్పించారు.

## అమరేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మేల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్



**ధర్మారం, తెలంగాణ ముచ్చట్లు ::**
ధర్మారం మండలం మేడారం గ్రామంలోని అమరేశ్వర స్వామి వారిని స్థానిక నాయకులతొ కలిసి ఎమ్మేల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువా తో ఘనంగా సన్మా నం చేసారు. ఈ సందర్భ ంగా అయన మాట్లాడుతూ అ శివయ్య కృప అందరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అయ న వెంట సందినవేని కొమురయ్య, ఉత్తేం రాజయ్య, వేల్పుల రవి యాదవ్,ఆలయ కమిటీ చైర్మన్ మణిశర్మ, ఐరిపల్లి శ్రీనివాస్ ,తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

మొదటిపేజీ తరువాయి

12 మంది సెక్టార్ ఆఫీసర్లు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ ఎన్నికలలో ఓటర్లు ఓటు వేసేందుకు ఓటరు గుర్తింపు కార్డుతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపించి వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ నెల 27న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం అన్ని జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో గల రిసెప్షన్ సెంటర్కు తరలిస్తామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత తో 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు. సీసీ కెమెరాల నిఘా తో పాటు కంట్రోల్ రూమ్ నుండి నిరంతర పర్యవేక్షణ ఉంటుందని వివరించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

**ప్రత్యేక సెలవు..**

గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు తమ ఓటు వినియోగించుకునేందుకు ప్రత్యేక సెలవు వర్తిస్తుందని తెలిపారు. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీలలో పని చేస్తూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు, కార్మికులు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమాన్యాలు అనుమతి, వెసులుబాట్లు ఇవ్వాలని కోరారు. ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద జిల్లా కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, ఇతర జిల్లా అధికారులు ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు.



### పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా..**

ఖమ్మం,నల్లగొండ, వరంగల్ ఉపాధ్యాయ నియోజక వర్గాల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం సందర్శించారు. వరంగల్ కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రి బ్యూషన్ సెంటర్లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపా యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. బ్యాలెట్ పద్ధతి ద్వారా పోలింగ్ ప్రక్రియను జరిపించాల్సిన తీరు గురించి, వెంట తీసుకెళ్లాల్సిన బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ సామాగ్రి గురించి ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించడానికి పంపిణీ కేంద్రానికి వచ్చిన పిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లు, అధికారులు పోలింగ్ లో ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ప్రకారం ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన బస్సులను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పీఎస్‌లకు తీసుకెళ్తున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. కాగా, జిల్లాలో 13 పోలింగ్ కేంద్రాలలో గురువారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్ కార్యాలయ ఆవరణల్లో బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందించామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి సిబ్బంది తమకు కేటాయించిన వాహనాలలో నేరుగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుని పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 2352 మంది ఉన్నారని వివరించారు. 13 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో పీ.ఓ, ఓపీఓలను నియమించామని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న వారు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్. సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, సెక్టోరల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ పోలింగ్ విధులను పకడ్బందీగా చేపట్టాలి

**-అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**

**ఖమ్మం జిల్లా..**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన సామాగ్రిని పోలింగ్ సిబ్బందికి అప్పజెప్పాలని సూచించారు. పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతూ, ఒకటికి రెండు సార్లు పోలింగ్ సామాగ్రి సరిచూసుకొని తీసుకొని వెళ్ళాలని, ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం ఖమ్మం జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, మొత్తం 4089 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు 9 సెక్టార్ అధికారులు, 28 ప్రిసైడింగ్ అధికారులు, 27 అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులు, 58 ఇతర పోలింగ్ సిబ్బంది , 28 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు, 8 రూట్లలో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది, సామాగ్రిని తరలిస్తున్నామని, వీటి కోసం 8 ఆర్టీసీ బస్సులను సన్నద్ధం చేశామని అన్నారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్, ఇతర సౌకర్యాలు కల్పించామని, జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. ఉపాధ్యాయ ఓటర్లందరూ తప్పనిసరిగా ఫిబ్రవరి 27న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని అదనపు కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పోలింగ్ సామాగ్రితో ఎన్నికల విధుల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి తరలివెళ్లి, పోలింగ్ కేంద్రంలో గురువారం నాటి పోలింగ్ కు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సహాయ రిటర్నింగ్ అధికారిణి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, పాల్గొన్నారు.

# గత బీఆర్ఎస్ ప్రభుత్వం మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదు

మొదటిపేజీ తరువాయి

అయిదు కారిడార్లను ప్రతిపాదించినట్లు ప్రధాని మోదీకి వివరించారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయిందని.. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి.. ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో కనెక్టవిటీ సులభమవుతుందని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని కోరారు. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీకి విన్నవించారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని? రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని పీఎంకు వివరించారు. రాష్ట్రంతో అంతటి ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానిని కోరారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందజేయాలని ప్రధానమంత్రికి వినతి పత్రాన్ని అందించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని పీఎంకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని పీఎం మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

## పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి దామోదర రాజనర్సింహ

మొదటిపేజీ తరువాయి

బస చేశారు. తాగునీరు, మరుగుదొడ్లు, బస్సులు, విద్యుత్ దీపాలతో అలంకరణ, భక్తులకు త్వరగా దర్శనం కల్గించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఈ క్రమంలో ఏడుపాయల్లో భక్తుల రద్దీ నెలకొంది. అని చెప్పారు. జాతర సందర్భంగా వనదుర్గా భవాని మాత ప్రధాన ఆలయాన్ని, మండపాన్ని, ధ్వజస్తంభాన్ని రంగు రంగుల పువ్వులతో శోభాయమానంగా అలంకరించాలన్నారు. ఏడుపాయల మహా జాతర ప్రధానంగా మూడు రోజులు జరుగుతుంది. నేడు మహాశివరాత్రి, రెండో రోజు జాతర వేడుకల్లో ప్రధాన ఘట్టమైన బండ్ల బోనాలు ఊరేగింపు, మూడో రోజు ఆదివారం రథోత్సవం ఉంటాయన్నారు. ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను కలెక్టర్ నేతృత్వంలో సంబంధిత ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. తాగునీటి వసతి, టాయిలెట్లు, బస్సులు, హెల్త్ క్యాంప్లు, గజ ఈతగాళ్ల ఇలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాంమని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## సీఎం స్టాలిన్‌కు హోంమంత్రి అమిత్ షా కౌంటర్

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో తమిళనాడులో శాంతిభద్రతల పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందన్నారు. అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో కూడా మహిళలకు భద్రత లేదన్నారు. 700 రోజులు గడిచినా, వెంగైవాయల్ కేసులో నిందితులను అరెస్టు చేయలేదన్నారు. డీఎంకే నాయకులందరూ అవినీతి కేసుల్లో మాస్టర్స్ డిగ్రీ చేశారని ఎద్దేవా చేశారు అమిత్ షా. అంతేకాదు డీలిమిటేషన్‌పై స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు కూడా రాజకీయంగా లబ్ది పొందేందుకేనన్నారు.

## జీవిత కాల నిషేధం..?

మొదటిపేజీ తరువాయి

సుప్రీంకోర్టు విచారించింది. ఈ నేపథ్యంలో దీనిపై స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు కోరింది. ఆ క్రమంలో సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం తాజాగా తన అభిప్రాయాన్ని వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసింది.

## మళ్లీ రెచ్చిపోయిన ఉగ్రవాదులు

మొదటిపేజీ తరువాయి

కాల్పులకు దిగాయన్నారు. ఈ కాల్పుల ఘటనపై ఆర్మీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో.. హుటాహుటిన భద్రత దళాలు రంగంలోకి దిగాయి. అందులోభాగంగా ఆ ప్రాంతంలో ఉగ్రవాదుల కోసం గాలింపుతోపాటు తనిఖీ కార్యక్రమాన్ని ముమ్మరం చేసినట్లు ఆర్మీ అధికారులు పేర్కొన్నారు. గతేడాది సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమిలోని పార్టీలు ఘన విజయం సాధించాయి. దీంతో దేశ రాజధాని న్యూఢిల్లీలో రాష్ట్రపతి భవన్‌లో ప్రధానిగా మోదీతోపాటు ఆయన కేబినెట్ మంత్రులు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతోంది. అదే సమయంలో జమ్మూ కశ్మీర్‌లో రియాసీ జిల్లాలోని శివ్ ఖోడీ ఆలయాన్ని సందర్శించుకొని.. కాట్రాకు యాత్రికులతో వెళ్తున్న బస్సుపై పోని ప్రాంతంలోని తెర్యాత్ గ్రామం వద్ద ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఉగ్రవాదుల కాల్పుల నుంచి తప్పించేందుకు డ్రైవర్.. బస్సు వేగాన్ని పెంచాడు. దీంతో ఆ బస్సు లోయలో పడిపోయింది. ఈ ఘటనలో పదిమంది యాత్రికులు అక్కడికక్కడే మరణించగా.. మరో 33 ప్రయాణికులు గాయపడ్డారు. ఆ నాటి నుంచి జమ్మూ కశ్మీర్‌లో ఎక్కడో అక్కడ ఉగ్రవాదులు కాల్పులకు తెగబడుతున్నారు. ఈ నేపథ్యంలో పలువురు మరణిస్తున్నారు. మరోవైపు గతేడాది జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అది కూడా ఆర్టికల్ 370 రద్దు అనంతరం ఈ ఎన్నికలు జరగడంతో.. ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టారు. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీకి ఓటర్లు పట్టం కట్టారు. దీంతో ఆ పార్టీ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇంకోవైపు జమ్మూ కశ్మీర్‌లో ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వం ఏర్పాటైనా.. అడపాదడపా ఉగ్రవాదులు రెచ్చి పోతుండడం పట్ల ఆ రాష్ట్ర ప్రజలు ఒకింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా కొటప్పలకొండ శివరాత్రి ఉత్సవాలు

**పల్నాడు, తెలంగాణ ముచ్చట్లు :**

కోటప్పకొండపై మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. కొండపై కొలువై వున్న త్రికోటేశ్వర స్వామికి బుధవారం తెల్లవారుజామున 2 గంటలకు తొలిపూజ ప్రారంభమైంది. ఆలయ పూజారులు బిందెతీర్థంతో స్వామి వారికి అభిషేకం చేశారు. తొలిపూజకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఎమ్మెల్యే అరవిందబాబు, ఆలయ ఈవో చంద్రశేఖర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. శివ నామస్మరణతో పరిసర ప్రాంతాలు మారుమోగాయి. వేకువజామునుంచే కొండకు చేరుకుని మహిళలు దీపాలు వెలిగించి భక్తిని చాటుకున్నారు. దీంతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు



నన్ను నడిపించేది ఆయనే..

# సీక్రెట్ రివీల్ చేసిన హార్దిక్

తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా మంచి జోరు మీదున్నాడు. వైట్ బాల్ క్రికెట్‌లో జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్, ఫీల్డింగ్‌లోనూ కాంట్రిబ్యూషన్ అందిస్తూ టీమ్‌కు తురుపుముక్కగా మారాడు. గతేడాది భారత్ టీ20 వరల్డ్ కప్ గెలుచుకోవడంలో మేజర్ రోల్ పోషించిన పాండ్యా.. ప్రస్తుత చాంపియన్స్ ట్రోఫీలోనూ మెన్ ఇన్ బ్లూను చాంపియన్‌ను చేయాలని భావిస్తున్నాడు. అందుకోసం తన శాయశక్తులా కృషి చేస్తున్నాడు. అలాంటోడు తన సక్సెస్ సీక్రెట్‌తో పాటు డైలీ రొటీన్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. పాండ్యా ఏం అన్నాడంటే.. పొద్దున లేవగానే హనుమాన్ చాలీసా వింటానని హార్దిక్ అన్నాడు. ఆంజనేయుడే తనను నడిపిస్తున్నాడని చెప్పాడు. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య తాను రోజును ఆరంభిస్తానని.. కనీసం 7 సార్లు హనుమాన్ చాలీసాను వింటానని తెలిపాడు. ఆ తర్వాత ఐస్ వాటర్‌తో స్నానం చేస్తానని.. ఫ్రెషప్ అయ్యాక గంట పాటు యోగా చేస్తానని పేర్కొన్నాడు పాండ్యా. యోగా సెషన్ ముగిశాక గంటన్నర పాటు జిమ్ చేసి.. చివరగా కాసేపు ధ్యానం సాధన చేస్తానన్నాడు. ఫిట్‌నెస్ సెషన్స్ ముగిశాక 45 నిమిషాల పాటు రెస్ట్ తీసుకుంటాడట హార్దిక్. ఆ తర్వాత లంచ్ చేస్తాడట. అది ముగిశాక కుటుంబ సభ్యులు, పిల్లలతో చాలా సేపు గడుపుతాడట. టీవీ చూస్తూ, కుక్కలతో ఆడుకుంటూ ఎంజాయ్ చేస్తాడట. లంచ్ తర్వాత గంట సేపు నిద్రపోవడం తనకు అలవాటు అని హార్దిక్ చెప్పుకొచ్చాడు. సాయంత్రం మరో రెండున్నర గంటల పాటు వర్కౌట్ సెషన్ ఉంటుందని.. ఇది తన డైలీ రొటీన్ అని అతడు షేర్ చేశాడు. రాత్రి 7 గంటలకు ఇంటికి తిరిగొచ్చి కాసేపు పుస్తకాలు చదువుతూ, జర్నల్స్ రాస్తూ గడుపుతాడట హార్దిక్. మ్యాచులు లేని సమయంలో ఇంటి దగ్గర ఉన్నప్పుడు ఈ రొటీన్ ఫాలో అవుతానని వివరించాడు. నైట్ 9.30 గంటలకు ఠంచనుగా నిద్రపోతానని రివీల్ చేశాడు. క్రమశిక్షణ, వర్కౌట్స్, దైవ ధ్యానం.. తన జర్నీలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఇదే తన సీక్రెట్ అన్నాడు.

# అస్సలు వదలను: రోహిత్



తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :

భారత సారథి రోహిత్ శర్మ తగ్గేదేలే అంటూ దూసుకెళ్తున్నాడు. అచ్చొచ్చిన వైట్‌బాల్ క్రికెట్‌లో టీమ్‌ను సక్సెస్‌ఫుల్‌గా ముందుకు నడిపిస్తున్నాడు. చాంపియన్స్ ట్రోఫీలో అతడి కెప్టెన్సీలోని మెన్ ఇన్ బ్లూ ఆడిన తొలి 2 మ్యాచుల్లో విజయాలు సాధించి సెమీస్‌కు క్వాలిఫై అయింది. తదుపరి న్యూజిలాండ్ మ్యాచ్ రిజల్ట్‌తో సంబంధం లేకుండా నాకౌట్స్‌కు అర్హత సాధించింది భారత్. సెమీస్, ఫైనల్స్‌లోనూ నెగ్గితే టీమిండియా ఖాతాలో మరో కప్పు వచ్చి చేరుతుంది. అందుకే మెగా టోర్నీ మీద ఫుల్ ఫోకస్ పెట్టాడు హిట్‌మ్యాన్. టీమ్ గెలుపు కోసం వ్యూహాలు పన్నుతూ బిజీబిజీగా ఉన్నాడు.వన్డే వరల్డ్ కప్–2023 కప్‌ను తృటిలో చేజార్చుకుంది భారత్. ఫైనల్ వరకు ఓటమి అనేది లేకుండా దూసుకెళ్లిన రోహిత్ సేన.. తుదిమెట్టుపై జారి కప్పును చేజార్చుకుంది. అందుకే ఈసారి ఆ తప్పిదాలు జరగకూడదని హిట్‌మ్యాన్ భావిస్తున్నాడు. 50 ఓవర్ల ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ ఐసీసీ ట్రోఫీని సొంతం చేసుకోవాల్సిందేనని పంతంతో ఉన్నాడు. ఈ నేపథ్యంలో అతడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తనకు క్రికెట్ తప్ప వేరే ధ్యాస లేదన్నాడు రోహిత్. తాను బతికేదే క్రికెట్ కోసమని తెలిపాడు. ఈ ఆటలోనే తాను సంతోషాన్ని వెతుక్కుంటున్నానని చెప్పుకొచ్చాడు.'క్రికెటే నాకు సర్వస్వం. నేను బతికేది ఈ ఆట కోసమే. ఈ గేమ్ నాకు సంతోషాన్ని ఇస్తోంది. ఎవరైనా ఆనందాన్ని వద్దనుకుంటారా?' అని రోహిత్ ఎదురు ప్రశ్నించాడు. గేమ్‌ను వదిలి ఉండలేనన్నాడు. చాంపియన్స్ ట్రోఫీలో భారత్ వరుస విజయాలపై అతడు హర్షం వ్యక్తం చేశాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రెండో మ్యాచ్‌లో ఆడిన తీరుపై హిట్‌మ్యాన్ ప్రశంసల జల్లులు కురిపించాడు. దేశానికి ఆడటం అంటే విరాట్‌కు ఎంతో ప్రేమ అని, టీమ్ కోసం ఏం చేయడానికైనా అతడు సిద్ధంగా ఉంటాడని తెలిపాడు. మ్యాచ్‌ను ఫినిష్ చేయడం కోహ్లీకి మంచి చేస్తుందని, అతడి కాన్ఫిడెన్స్ మరింత పెరుగుతుందన్నాడు రోహిత్.

# రోహిత్‌కే స్పాట్ పెట్టాడుగా..?

తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :

చాంపియన్స్ ట్రోఫీ ఆరంభానికి ముందు వరకు టీమిండియాను ఓ సమస్య వేధిస్తూ వచ్చింది. అదే సీనియర్ల ఫామ్. సారథి రోహిత్ శర్మతో పాటు టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ పరుగులు చేయడానికి ఆపసోపాలు పడుతుండ టంతో మెగా టోర్నీలో భారత్ పరిస్థితి ఏంటి? అని అంతా ఆందోళన పడ్డారు. కానీ ఇంగ్లండ్‌తో సిరీస్‌లో హిట్‌మ్యాన్ ఫామ్ అందుకోవడం, చాంపియన్స్ ట్రోఫీతో కోహ్లీ టచ్‌లోకి రావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ముఖ్యంగా విరాట్ మునుపటి స్టైల్‌లో పాకిస్థాన్‌పై ఆడిన యాంకర్ ఇన్నింగ్స్, సెంచరీ కొట్టి న తీరు, మ్యాచ్ ముగిసేవరకు క్రీజులో నిలబడిన విధానానికి అంతా ఫిదా అయ్యారు. ఈ నేపథ్యంలో ఫ్యాన్స్‌లో మరింత జోష్ పెంచుతూ టాప్‌లోకి దూసుకొచ్చాడు కింగ్. ఐసీసీ తాజాగా ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో కోహ్లీ తిరిగి టాప్-5లోకి ఎంట్రీ ఇచ్చాడు. 743 రేటింగ్ పాయింట్లతో అతడు 5వ స్థానంలో నిలిచాడు. పాక్‌పై సెంచరీ అతడికి కలిసొచ్చింది. దీని




వల్ల ఒక స్థానం మెరుగవడంతో టాప్-5లోకి దూసుకొచ్చా డు. వన్డే బ్యాటర్ల ర్యాం కింగ్స్‌లో కోహ్లీ కంటే ముందు హెన్రిచ్ క్లాసెన్ (749 పాయింట్లు), భారత కెప్టెన్ రోహిత్ శర్మ (757 పాయింట్లు), బాబర్ ఆజం (770)లు నాలుగు, మూడు, రెం డు స్థానాల్లో కొనసాగుతున్నారు. ఈ జాబితాలో భారత వైస్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ (817 పాయింట్లు) టాప్‌లో కంటి న్యూ అవుతున్నాడు.ఐదో స్థానంలో ఉన్న కోహ్లీకి థర్డ్ ప్లేస్‌లో ఉన్న రోహిత్‌కు మధ్య పాయింట్లలో ఉన్న వ్యత్యాసం 14 మాత్రమే. విరాట్ ఫామ్‌లోకి వచ్చాడు కాబట్టి చాంపి యన్స్ ట్రోఫీ తదుపరి మ్యాచుల్లో అతడు బాగా ఆడితే రోహిత్ ను దాటేసినా ఆశ్చర్యపోవాల్సిన పనిలే దు. హిట్‌మ్యాన్‌ను అధిగమించినా గిల్ (817 రేటింగ్ పాయింట్లు)ను కోహ్లీ అందుకో వడం కష్టమే అని చెప్పాలి. అయితే ఊహించని రీతిలో చెలరే గడం, నిలకడగా పరుగులు చేయడం లో ముందుండే కింగ్ తలచుకోవాలే గానీ తక్కువ సమయంలో ర్యాంకిం గ్స్‌లో అగ్రస్థానానికి దూసుకొచ్చే స్తాడని క్రికెట్ ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు.

# ఒక్క మ్యాచ్‌తో టోటల్ చేంజ్



తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :

చాంపియన్స్ ట్రోఫీ–2025లో టీమిండియా దూసుకెళ్తోంది. బ్యాక్ టు బ్యాక్ విక్టరీస్‌తో ప్రత్యర్థులకు డేంజర్ సిగ్నల్స్ పంపిస్తోంది. వరుసగా బంగ్లాదేశ్, చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను చిత్తు చేసి సెమీఫైనల్స్‌కు క్వాలిఫై అయింది భారత్. ఇదే జోరులో తదుపరి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను కూడా ఓడించి.. నాకౌట్‌కు ముందు మరింత ఆత్మవిశ్వాసాన్ని కూటగట్టుకోవాలని చూస్తోంది. ఇంకో రెండు మ్యాచులు నెగ్గితే కప్పు మనదే కాబట్టి ఎక్కడా అలసత్వం, పొరపాట్లకు తావివ్వొద్దని భావిస్తోంది. ఈ తరుణంలో సారథి రోహిత్ శర్మ, సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఇతర ఆటగాళ్లలో అగ్గి రాజేస్తున్నారు. దీని గురించి మరింతగా తెలుసుకుందాం.. ఏ ఆటలోనైనా రికార్డులు, రివార్డులు గురించి ఆలోచించడం సాధారణమే. ఆటగాళ్ల గొప్పతనాన్ని రికార్డులు, స్టాటిస్టిక్స్, అవార్డులు, రివార్డులు, క్రేజ్ ఆధారంగానే అంచనా వేస్తారు. అయితే రోహిత్–కోహ్లీ మాత్రం వీటన్నింటినీ పక్కనపెట్టి జట్టు విజయమే లక్ష్యంగా ముందుకు కదులుతున్నారు. చాంపియన్స్ ట్రోఫీలో వీళ్ల బ్యాటింగే దీనికి నిదర్శనం. ఔట్ అయినా ఫర్వాలేదు ఉన్నంత సేపు టీమ్‌కు మంచి స్టార్ట్ ఇవ్వడం, ప్రత్యర్థి బౌలర్లను డిఫెన్స్‌లోకి నెట్టడమే టార్గెట్‌గా రోహిత్ ఆడుతున్నాడు. అతడు తలచుకుంటే వాటిని బిగ్ స్కోర్స్‌గా మలచడం, కూల్‌గా ఆడుతూ సెంచరీలుగా కన్వర్ట్ చేయొచ్చు. కానీ ఉన్నంత సేపు విధ్వంసం, ఊచకోత కోయడమే ప్లాన్‌గా అతడు బ్యాటింగ్ చేస్తున్నాడు.కోహ్లీ కూడా మైల్‌స్టోన్స్ గురించి పట్టించుకోకుండా పట్టుదలతో క్రీజులో నిలబడుతున్నాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో కూడా సెంచరీపై అతడు పెద్దగా ఆసక్తి కనబర్చినట్లు అనిపించలేదు. అక్షర్ పటేల్ ఆఖర్లో ఎలాగూ గెలుస్తామనే ఉద్దేశంతో వరుసగా స్ట్రైకింగ్ ఇచ్చి సెంచరీ మార్క్‌ను అందుకునేలా ప్రోత్సహించడంతో కోహ్లీ ఆ దిశగా ప్రయత్నించాడు. ఈ మధ్య కాలంలో రోకో జోడీ వరుస వైఫల్యాలతో విమర్శల పాలవుతున్నారు. వాళ్లు కావాలనుకుంటే భారీ స్కోర్లతో క్రిటిక్స్‌కు కౌంటర్ ఇవ్వొచ్చు. కానీ ఆ అవకాశం వస్తున్నా ముందు టీమ్ విజయం, ఆ క్రమంలో కుదిరితే రికార్డులు బ్రేక్ చేయడం అనేలా ఆడుతున్నారు. తమ ఆటతో టీమ్‌లోని ఇతర ఆటగాళ్లకూ అదే అలవాటు చేస్తున్నారు. పర్సనల్ రికార్డుల కంటే టీమ్ గెలుపు, కప్పు కొట్టడమే లక్ష్యంగా ఆడేలా వారిలో అగ్గి పుట్టిస్తున్నారని క్రికెట్ ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు. ఇది భారత్‌కు చాలా మందిదని.. లాంగ్ టైమ్‌లో టీమ్‌కు ఎంతో మంచి చేస్తుందని చెబుతున్నారు.

నేను టీమిండియాను

# తప్పుపట్టలేదు

ప్యాట్ కమిన్స్ ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు దుబాయ్‌లో ఆడిన కారణంగా భారత్‌కు అన్యాయంగా ప్రయోజనం కలిగిందని తానెప్పుడూ అనలేదని ఆస్ట్రేలియా క్రికెటర్ ప్యాట్ కమిన్స్ ఎక్స్ వేదికగా స్పష్టం చేశాడు. తన మాటలను వక్రీకరించారని ఆస్ట్రేలియా మీడియా కోడ్‌క్రికెట్‌పై మండిపడ్డాడు. తానెపుడూ అలా అనలేదని ఎక్స్ వేదికగా స్పందించాడు ప్యా కమిన్స్ ఐసీసీని విమర్శించినట్టు కోడ్‌క్రికెట్ మీడియా సంస్థ ఓ పోస్టులో పేర్కొంది. భారత్‌కు తనకు నచ్చిన వేదికలపై ఆడనివ్వడంతో అన్యాయంగా ప్రయోజనం పొందిందని ప్యాట్ అన్నట్టు కోడ్ క్రికెట్ పేర్కొంది. ఈ మేరకు అతడి వ్యాఖ్యలను కోటేషన్స్‌లో కూడా పెట్టి ఓ ఫొటో షేర్ చేసింది. మిగతా టీంలు మ్యాచ్‌ల కోసం పాకిస్థాన్, దుబాయ్‌ల మధ్య చక్కర్లు కొడుతుంటే భారత్‌కు మాత్రం తన మ్యాచులన్నీ ఒకే వేదికపై ఆడే అవకాశం దక్కిందని కమిన్స్ అన్నట్టు కోడ్ క్రికెట్ పేర్కొంది. ఫలితంగా ఒక్కసారిగా దుమారం రేగింది. ఆ తరువాత కోడ్‌క్రికెట్ ఆ పోస్టును డిలీట్ చేసినప్పటికీ ప్యాట్ వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది.

# చాంపియన్స్ ట్రోఫీ.. 100 మంది పోలీసులపై వేటు..?

తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :

చాంపియన్స్ ట్రోఫీ–2025 ఆతిథ్య హక్కులు దక్కడంతో పాకిస్థాన్ ఎగిరి గంతేసింది. భారత్ సహా పలు దేశాలు తమ దగ్గర ఆడేందుకు తిరస్కరించడంతో పరువు పోగొట్టుకున్న వేళ.. ఐసీసీ టోర్నమెంట్ నిర్వహణ అవకాశం దక్కడంతో సంతోషంలో మునిగిపోయింది. కానీ అప్పటి నుంచి ఏదీ పాక్ క్రికెట్‌కు కలసి రావడం లేదు. ఒకవైపు టీమ్ పెర్ఫార్మెన్స్ పడిపోవడం, మరోవైపు పాక్‌కు వచ్చేది లేదని భారత్ కరాఖండీగా చెప్పడంతో పీసీబీకి ఏం చేయాలో పాలుపోలేదు. టోర్నమెంట్ మొదలైనా పాక్ బోర్డును సమస్యలు మాత్రం వదలడం లేదు. తాజాగా ఈ ట్రోఫీ కారణంగా ఏకంగా 100 మంది పోలీసులను సస్పెండ్ చేసే వరకు వెళ్లిందట. దీని గురించి మరింతగా తెలుసుకుందాం..చాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా భద్రతా విధులు నిర్వర్తించేందుకు పంజాబ్ ప్రావిన్స్‌లోని కొందరు పోలీసులు నిరాకరించారట. దీంతో వాళ్లపై అక్కడి సర్కారు వేటు వేసిందని తెలుస్తోంది. వేటు పడిన వాళ్లంతా పోలీసు దళంలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్నారని వినిపిస్తోంది. సీటీ–2025 నేపథ్యంలో పలు సందర్భాల్లో వాళ్లకు డ్యూటీ కేటాయించగా.. హాజరుకాలేదని గుర్తించడంతో గవర్నమెంట్ ఈ డెసిషన్ తీసుకుందని సమాచారం. లాహోర్‌లోని గడాఫీ స్టేడియం నుంచి టీమ్స్ బస చేసే హోటల్స్ వరకు ప్లేయర్లకు భద్రతగా ఉండేందుకు పోలీసులను కేటాయించామని.. వాళ్లలో కొందరు హాజరుకాకపోవడంతో వేటు వేశామని పంజాబ్ ప్రావిన్స్ ఐజీపీ ఉస్మాన్ అన్వర్ తెలిపారు.పెద్ద సంఖ్యలో పోలీసులు విధులకు అటెండ్ కాకపోవడంపై అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకు ఇలాంటి నిర్ణయం తీసుకున్నారని షాక్ అవుతున్నారు. అయితే భారత్‌తో మ్యాచ్‌లో పాక్ ఓడటం పోలీసులను తీవ్రంగా నిరాశపర్చిందని.. విధులకు



వెళ్లకూడదనే డెసిషన్‌కు ఇదీ ఓ కారణమై ఉండొచ్చని వినిపిస్తోంది. సుదీర్ఘ పనిగంటలతో అలసట, ఒత్తిడికి గురవుతున్నారని.. అందుకే విధులకు వెళ్లకూడదనే నిర్ణయం తీసుకున్నారని పాక్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఏదేమైనా ఆల్రెడీ టోర్నమెంట్ నుంచి పాక్ టీమ్ బయటకు వచ్చేయడం, అటు భారత్‌పై ఓడటం, టీమిండియా మ్యాచులు తమ దగ్గర కాకుండా దుబాయ్‌లో జరగడం.. ఇలా చాలా విషయాలు అక్కడి పోలీసులను విధులు హాజరు కాకూడదనే నిర్ణయం తీసుకోవడం వెనుక కారణమై ఉండొచ్చని నెటిజన్స్ అంటున్నారు.

# ‘టాక్సిక్ అంతర్జాతీయ స్థాయి కథ

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా న్యూస్ :**

‘టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రొన్-అప్స్’ భారతీయ చిత్రసీమలో కొత్త ఒరవడిని సృష్టిస్తోంది. ఇంగ్లీష్ కన్నడ రెండింటిలోనూ చిత్రీకరించబడిన మొట్ట మొదటి బిగ్ స్కేల్ భారతీయ చిత్రంగా చరిత్ర సృష్టించనుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించే ఈ సినిమా హిందీ, తెలుగు, తమిళం, మలయాళం వంటి భాషల్లో డబ్బింగ్ చేయనున్నారు. రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న ఈ చిత్రాన్ని, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన గీతూ మోహనదాస్ దర్శకత్వం వహిస్తున్నారు. సినిమా కన్నడలో భారతీయ ప్రేక్షకులకు, ఇంగ్లీష్‌లో ప్రపంచ వ్యాప్తంగా అందరికీ కనెక్ట్ అయ్యేలా రూపొందించబడింది.డైరెక్టర్ గీతూ మోహనదాస్ మాట్లాడుతూ – “‘టాక్సిక్’ కోసం మేము ఒక అంతర్జాతీయ స్థాయి కథను సృష్టించాలనుకున్నాం. ఇది భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా కూడా ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండాలి. అందుకే కన్నడ, ఇంగ్లీష్ రెండింటిలోనూ చిత్రీకరించాం. ఈ సినిమా భాషలు, సాంస్కృతిక భేదాలను దాటి అందరి హృద యాలను తాకేలా ఉంటుంది” అన్నారు. నిర్మాత వెంకట్ నారాయణ మాట్లాడుతూ “టాక్సిక్’ విషయంలో మా లక్ష్యం చాలా స్పష్టంగా ఉంది. భారతదేశం మాత్రమే కాకు ండా



ప్రపంచవ్యాప్తంగా ఆకట్టులునే చిత్రం గా టాక్సిక్‌ను రూపొందిస్తున్నాం. ‘టాక్సిక్’ తప్పకుండా ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తుంది, అలాగే భారతీయ సినిమాను ప్రపంచ స్థాయికి తీసుకెళ్తుంది” అన్నారు.యష్ తన ‘మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్’ సంస్థ ద్వారా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వెంకటేష్ కె నారాయణ మరో నిర్మాత. ఈ చిత్రంలో హాలీవుడ్ స్థాయిలో యాక్షన్ సన్నివేశాలను రూపొందించేందుకు ‘జాన్ విక్’ మరియు ‘ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్’ సినిమాల్లో పని చేసిన యాక్షన్ కొరియోగ్రాఫర్ జెజె పెర్రీని తీసుకున్నారు. అలాగే, విజువల్ ఎఫెక్ట్స్ కోసం ‘డ్యూన్: పార్ట్ 2’ సినిమాకు బీఏఎఫ్టీఏ అవార్డు గెలుచుకున్న స్టూడియో పని చేస్తోంది. యష్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ‘బర్త్‌డే పీక్’ టీజర్, సినిమా గ్రాండియర్ ని ప్రజెంట్ చేస్తోంది. సినిమా షూటింగ్ 2024 ఆగస్టులో ప్రారంభమైంది. ఇది ఇప్పటివరకు తీసిన హయ్యస్ట్ బడ్జెట్ భారతీయ చిత్రాల్లో ఒకటిగా నిలుస్తోంది.

# నిర్మాత బన్నీ వాసుకు జనసేన కీలక బాధ్యతలు



**తెలంగాణ ముచ్చట్లు, సినిమా న్యూస్ :**

ప్రముఖ నిర్మాత బన్నీ వాసుకు అరుదైన అవకాశం లభించింది. ఆయనకు జనసేన పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించినట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. మార్చి 14, 2025న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుగనుండగా.. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లలో ఆయన ప్రముఖ పాత్ర పోషించనున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆయనను పబ్లిసిటీ అండ్ డెకరేషన్ ఇన్‌ఛార్జ్‌గా నియమించినట్లు సమాచారం. ఈ సభకు సంబంధించిన నిర్వహణ మొత్తం బన్నీ వాసు నేతృత్వంలో జరగనుందని తెలుస్తోంది. ఈ కీలక నియామకంతో జనసేన ఆవిర్భావ దినోత్సవ సభను గ్రాండ్‌గా నిర్వహించేందుకు పార్టీ సన్నాహాలు చేస్తోంది. బన్నీ వాసు సినిమా నిర్మాణంలోని తన నైపుణ్యాన్ని, సంస్థాగత నైపుణ్యాలను ఈ ఈవెంట్ విజయవంతానికి ఉపయోగించనున్నారని అభిమానులు ఆశిస్తున్నారు.


# తెలుగులోనూ వచ్చేస్తున్న శంభాజీ మహారాజ్!






**తెలంగాణ ముచ్చట్లు, సినిమా న్యూస్ :**

ఛత్రపతి శంభాజీ మహారాజ్ వీరగాథ ‘ఛావా’గా రూపుదిద్దుకుని, జాతీయ స్థాయిలో విశేష ఆదరణ పొందుతోంది. ఈ సినిమాను హిందీతో పాటు ఇతర భారతీయ భాషల్లోనూ అనువదించి విడుదల చేసి ఉంటే బాగుండేదని కొన్ని రోజులుగా వివిధ వర్గాలు కోరుతున్నాయి. మిగిలిన భాషల సంగతి ఎలా ఉన్నా... తెలుగువారి కోరిక మాత్రం ఇప్పుడు నెరవేరబోతోంది. మార్చి 7న ఈ సినిమాను తెలుగులో డబ్ చేసి అల్లు అరవింద్‌కు చెందిన గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ విడుదల చేయబోతోంది. 300 కంటే ఎక్కువ బ్లాక్ బస్టర్ తెలుగు, హిందీ, ఇంగ్లీష్ చిత్రాలను రిలీజ్ చేసిన ట్రాక్ రికార్డ్ వున్న గీతా ఆర్ట్స్‌కు ఈ అవకాశాన్ని దినేశ్ విజన్‌కు చెందిన మాడ్డాక్ ఫిలిమ్స్ సంస్థ ఇచ్చింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన ‘పుష్ప – 2’ సినిమాతో హిందీలో ‘ఛావా’ విడుదల కావాల్సి ఉంది. కానీ ‘పుష్ప’ ఫీవర్ కు భయపడి ‘ఛావా’ చిత్రం విడుదలను మేకర్స్ వాయిదా వేసుకున్నారు. అది ఓ రకంగా ఇద్దరికీ కలిసొచ్చింది. ఎందుకంటే... ‘పుష్ప –2’లో నటించిన రశ్మికా మందణ్ణే ‘ఛావా’లోనూ నాయిక పాత్రను పోషించింది. ఇప్పుడు ‘ఛావా’ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ పంపిణీ చేయడం కూడా అందరికీ ఆనందాన్ని ఇస్తోంది. ప్రస్తుతం గీతా ఆర్ట్స్ సంస్థ రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో నిర్మిస్తున్న లేడీ ఓరియంటెడ్ మూవీ ‘ది గర్ల్ ఫ్రెండ్’లో రశ్మికా మందణ్ణ టైటిల్ రోల్ ప్లే చేస్తోంది. ఓ రకంగా ఆమెతో గాఢానుబంధం ఉన్న సంస్థే ‘ఛావా’ తెలుగు వర్షన్ ను విడుదల చేస్తోంది. విక్కీ కౌశల్ శంభాజీగా నటించిన ‘ఛావా’లో, రష్మిక మందణ్ణ యేసుబాయి భోంస్లేగా, అక్షయ్ ఖన్నా ఔరంగజేబుగా, డయానా పెంటీ జినత్–ఉన్–నిస్సా బేగంగా, అశుతోష్ రాణా హంబిర్రావ్ మోహితేగా, దివ్య దత్తా సోయారా బాయిగా నటించారు. ఫిబ్రవరి 14న విడుదలైన ‘ఛావా’ 11 రోజుల్లో భారతదేశంలో రూ. 417.20 కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది.






## ఆర్‌సి ’లో నా రోల్ స్పెషల్‌గా ఉంటుంది

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా న్యూస్ :**

కన్నడ చక్రవర్తి, సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ క్యాన్సర్ వ్యాధి నుంచి ఇప్పుడిప్పుడే పూర్తిగా కోలుకుంటున్నాడు. గత కొన్ని నెలలుగా శివరాజ్ కుమార్ క్యాన్సర్‌తో పోరాడుతున్న విషయం తెలిసిందే. అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామీ క్యాన్సర్ ఆసుపత్రిలో క్యాన్సర్ కోసం శస్త్రచికిత్స చేయించుకున్నారు. అయితే ఆపరేషన్ అనంతరం శివరాజ్ కుమార్ క్యాన్సర్ నుంచి పూర్తిగా కోలుకున్నట్లు అతడి భార్య గీత శివరాజ్ కుమార్ జనవరి 1న వెల్లడించింది. ఇక క్యాన్సర్ నుంచి కోలుకున్న శివరాజ్ కుమార్ మార్చి నుంచి సినిమా షూటింగ్‌లను తిరిగి ప్రారంభించనున్నారు.ఇప్పటికే మార్చి 03 నుంచి ఎస్‌ఆర్‌కె 131 అనే సినిమా షూటింగ్ ప్రారంభం కానుండగా.. ఈ చిత్రం అనంతరం రామ్ చరణ్ కథానాయకుడిగా రాబోతున్న ఆర్‌సి 16? సినిమా షూటింగ్‌లో పాల్గొననున్నారు. ఇది ఒక పాన్‌ఇండియా చిత్రంగా రూపొందుతోంది, బుచ్చిబాబు సానా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. అయితే తన అప్‌కమింగ్ సినిమాలకు సంబంధించి శివన్నా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడాడు. క్యాన్సర్ వ్యాధి నుంచి కోలుకున్న కూడా కొంత అలసటగా ఉంది. కానీ మెల్లిమెల్లిగా కోలుకుంటున్నాను. డాక్టర్లు కూడా ఒక నెల పాటు విశ్రాంతి తీసుకోమని సూచించారు. మార్చి నాటికి నేను పూర్తిగా కోలుకుని, రెట్టింపు ఉత్సాహంతో తిరిగి వస్తాను అని భరోసా ఇచ్చారంటూ శివరాజ్ కుమార్ చెప్పుకోచ్చాడు. ఇక రామ్ చరణ్ సినిమా గురించి శివన్న మాట్లాడుతూ.. మార్చి 5న హైదరాబాద్ వెళ్తున్నా. కొన్ని రోజుల పాటు రామ్‌చరణ్ సినిమా షూట్‌లో పాల్గొంటా. ఈ చిత్రంలో నా పాత్ర ప్రత్యేకంగా ఉంటుంది అంటూ చెప్పుకోచ్చాడు.

## ప్రభాస్ -ప్రశాంత్ వర్మ కాంబో ఫిక్స్.?



**తెలంగాణ ముచ్చట్లు, సినిమా న్యూస్ :**

హనుమాన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ ప్రస్తుతం ‘జై హనుమాన్’ సినిమాను తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఇదే కాకుండా నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞతో ఒక సినిమా.. అలాగే ఇండియన్ ఫస్ట్ సూపర్ వుమెన్ ప్రాజెక్ట్ మహాకాళి అనే ప్రాజెక్ట్‌లను చేయబోతున్నాడు ప్రశాంత్ వర్మ. అయితే ఈ మూడు సినిమాలు కాకుండా తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి తాజాగా మరో సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా ప్రశాంత్ వర్మ ఒక సినిమా చేయబోతున్నట్లు తెలుస్తుంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ఈ సినిమా రానుండగా.. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి స్క్రిప్ట్ సనులు జరుగుతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ ప్రాజెక్ట్ కోసం త్వరలోనే ప్రభాస్ లుక్ టెస్ట్‌లో పాల్గొననున్నారని సమాచారం. ఇక ఈ సినిమాను కన్నడ టాప్ బ్యానర్ హెూంబలే ఫిలిమ్స్ నిర్మించబోతున్నట్లు టాక్. మైథలాజికల్ మూవీగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in